


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


నేడు అన్నమయ్య జిల్లాలో
**సీఎం చంద్రబాబు పర్యటన**
3

## వైసీపీ హత్యాకాండపై..
# ప్రత్యేక ట్రైబ్యునల్



- దారుణ రాజకీయ హత్యల నిగ్గు తేల్చాల్సిందే
- టీడీపీ పొలిట్‌బ్యూరో భేటీలో కీలక నిర్ణయం
- వైసీపీ హయాంలో అక్రమ కేసుల ఎత్తివేతకూ నిర్ణయం
- బీసీలకు తగ్గిన 'స్థానిక' కోటా పునరుద్ధరణ
- అగ్రిగోల్డ్ బాధితులకు 'భూమి' రూపంలోనే న్యాయం
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే 'తల్లికి వందనం'
- అన్నదాత సుఖీభవ, వేట నిషేధ పరిహారానికీ రెడీ
- ఎన్నికల హామీలపై మడమతిప్పేది లేదు...
- కాలపరిమితిలో నామినేటెడ్ పోస్టులూ భర్తీ..
- కడప వేదికగా మేలో మూడురోజుల మహానాడు
- పార్టీ సభ్యత్వాలు కోటి దాటడంపై ఆనందం
- కుటుంబ సాధికార సభ్యత్వాలను పునరుద్ధరించే యోచన
- చంద్రబాబు అధ్యక్షతన పొలిట్‌బ్యూరో సుదీర్ఘ భేటీ
- సమావేశ నిర్ణయాలు వెల్లడించిన అచ్చెన్నాయుడు, పల్లా

- వివరాలు 2,3లో..



## అమ్మవారి ఆశీస్సులతో అంతా సుభిక్షం!


- రాష్ట్రాన్ని చల్లగా చూడాలని అమ్మవారిని కోరుకున్నా
- ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సీఎం పూజలు
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

4

## గెలుపుతోనే సుస్థిరత

- ఏ ఎన్నికల్లోనైనా కష్టపడితేనే మంచి ఫలితాలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి సమన్వయంతోనే గెలుపు సాధ్యం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం దిశానిర్దేశం
- కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్

3





ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే..
## డీఎస్సీ నోటిఫికేషన్

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వైసీపీ ఆందోళనలు విడ్డూరం
- రూ.3 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిన జగన్
- ఆ బకాయిలు మేము తీరుస్తున్నాం: మంత్రి లోకేష్

5



## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

- పర్యటనలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు
- అధికారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశం

7

# ఇబ్బందులు తీర్చి ఆదుకోండి

- మంత్రి లోకేష్‌కు పలువురి వినతి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో సామాన్యులు, పార్టీ కార్యకర్తలను కలిసిన మంత్రి లోకేష్
- సమస్యలపై వినతిపత్రాల స్వీకరణ
- పరిష్కారానికి కృషిచేస్తామని హామీ

6



## వైసీపీ నేతల భూకబ్జా యత్నం

- ప్రశ్నిస్తే రౌడీలతో దాడులు
- చర్యలు తీసుకోవాలని బాధితురాలి గోడు
- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు
- వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి

8



చైతన్యరథం

## వైసీపీ హత్యాకాండపై..

# ప్రత్యేక ట్రైబ్యునల్



- దారుణ రాజకీయ హత్యల నిగ్గు తేల్చాల్సిందే
- టీడీపీ పొలిట్‌బ్యూరో భేటీలో కీలక నిర్ణయం
- వైసీపీ అక్రమ కేసుల ఎత్తివేతకూ నిర్ణయం
- బీసీలకు తగ్గిన 'స్థానిక' కోటా పునరుద్ధరణ
- అగ్రిగోల్డ్ బాధితులకు 'భూమి' రూపంలోనే న్యాయం
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే 'తల్లికి వందనం'
- అన్నదాత సుఖీభవ, వేట నిషేధ పరిహారానికీ రెడీ
- ఎన్నికల హామీలపై మడమతిప్పేది లేదు...
- కాలపరిమితిలో నామినేటెడ్ పోస్టులూ భర్తీ..
- కడప వేదికగా మే లో మూడురోజుల మహానాడు
- పార్టీ సభ్యత్వాలు కోటి దాటడంపై ఆనందం
- కుటుంబ సాధికార సభ్యత్వాలను పునరుద్ధరించే యోచన
- చంద్రబాబు అధ్యక్షతన పొలిట్‌బ్యూరో సుదీర్ఘ భేటీ
- సమావేశ నిర్ణయాలు వెల్లడించిన అచ్చెన్నాయుడు, పల్లా

అమరావతి (చైతన్య రథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగిన రాజకీయ హత్యల నిగ్గు తేల్చేందుకు ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో నిర్ణయించినట్టు వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. అధికారం అండ చూసుకుని వైసీపీ శ్రేణులు సాగించిన దమనకాండపై నమోదైన కేసుల దర్యాప్తు సాగుతున్నా.. రాష్ట్రాన్నే భయభ్రాంతులకు గురిచేసిన వైసీపీ హత్యాకాండను త్వరితగతిన నిగ్గు తేల్చేందుకు ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటే సరైన మార్గంగా పొలిట్‌బ్యూరో ఒక నిర్ణయానికి వచ్చినట్టు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశమైంది. పార్టీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా నాలుగున్నర గంటలపాటు సాగిన సమావేశంలో పార్టీ నిర్మాణానికి సంబంధించిన అంశాలు, ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఎన్నికల హామీల అమలు, గత వైసీపీ ప్రభుత్వ పాలనలో సాగిన దురాఘతాలు.. తదితర అంశాలపై పొలిట్‌బ్యూరో సుదీర్ఘంగా చర్చించింది. ప్రధానంగా.. వైకాపా పెట్టిన అక్రమ కేసుల్ని నిర్ణీత కాలపరిమితిలో ఎత్తివేసేలా చర్యలకు నిర్ణయించార. అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాల్సిన మొత్తం.. భూమి రూపంలోనే ఇచ్చేలా ఆలోచన చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తగ్గిన 10శాతం రిజర్వేషన్ కోటా పునరుద్ధరణకు చట్టపరమైన అంశాలు పరిశీలిస్తున్నామని, జూన్‌లోగా మరో మూడు ఎన్నికల హామీలు అమల్లోకి తెస్తున్నట్టు స్పష్టం చేశారు. తల్లికి వందనం నిధులు విడుదల చేసి.. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించనున్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 20వేల పరిహారం చెల్లించేందుకు నిర్ణయించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 60శాతం నెరవేర్చామని, ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చందుకు పార్టీ కట్టుబడి ఉన్నట్టు పోలిట్‌బ్యూరోలో చర్చించారు. ఐదేళ్ల విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని.. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలో ఎలా ప్రగతి బాటకు తీసుకొచ్చిందీ, ఊహించని పథకాలు ప్రవేశపెట్టడంపై నా ముఖ్యమంత్రి సామర్థ్యాన్ని ప్రశంసిస్తూ.. పొలిట్ బ్యూరో హర్షం వ్యక్తం చేసింది. ఈసారి కడప జిల్లాలో మూడురోజుల పాటు 'మహానాడు' నిర్వహణకు



పొలిట్‌బ్యూరో ఆమోదం తెలిపింది. మే 27, 28 తేదీల్లో మహానాడు తీర్మానాలు, 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయిం చింది. ఇకపై పార్టీ కార్యాలయంలో నిర్వహించే ప్రజావేదికకు ప్రతి శనివారం మంత్రులు హాజరవ్వాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించింది.

సమావేశం అనంతరం పొలిట్‌బ్యూరో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సంయుక్తంగా మీడియాకు వెల్లడించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికలలో ఆచెంచల విశ్వాసంతో ఎన్డీయే కూటమికి పట్టంగట్టిన రాష్ట్ర ప్రజలకు టీడీపీ పొలిట్‌బ్యూరో ధన్యవాదాలు ప్రకటించినట్టు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. వైసీపీ ఏలుబడిలో విధ్వంసానికి గురైన రాష్ట్రానికి మేలు జరుగుతున్న నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి పట్టంగట్టినందుకు.. అధికారం చేపట్టిన ఏడు నెలల కాలంలో సాధించిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమాన్ని పొలిట్‌బ్యూరోలో సుదీర్ఘంగా చర్చించినట్టు మంత్రి వెల్లడించారు. గత ఐదేళ్ల విధ్వంసాన్ని సరిచేస్తూ ముందుకెళ్తున్నామని, ఏడు నెలల కాలంలో ఎవరూ ఊహించని, అమలు చేయలేని కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్న వెల్లడించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అవార్డులలో పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్, మరికొందరు తెలుగు ప్రముఖులకు 'పద్మ' అవార్డులు దక్కడంపట్ల.. వారందరికీ పొలిట్‌బ్యూరో అభినందనలు తెలిపిందన్నారు. పార్టీ జాతీయాధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గంటన్నరపాటు టీడీపీ మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్నీ క్షణ్ణంగా చదివి.. అమలైన హామీలు, అమలవుతున్న హామీలు, అమలు చేయాల్సిన హామీలపై సుదీర్ఘంగా చర్చించారని మంత్రి వెల్లడించారు. తన రాజకీయ అనుభవంలో ప్రజలకు ఇచ్చిన హామీలపై మేనిఫెస్టోను ముందు పెట్టుకుని ఇంత క్షణ్ణంగా చర్చించిన దాఖలా చూడలేదని మంత్రి అచ్చెన్న భావోద్వేగంగా వెల్లడించారు. కూటమి గద్దెనెక్కిన దగ్గర్నుంచీ ఏడు నెలల కాలంలో సాధించిన అభివృద్ధిపైనా విస్తృతంగా చర్చించామన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలవల్ల కూటమి అధికారం చేపట్టేసరికి ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థతతో ఒక్కొక్కటీ క్లియర్ చేసుకుంటూ వస్తున్నామన్నారు. ఇంకా కొన్ని ఇబ్బందులు లేకపోలేదని, ముఖ్యమంత్రి చొరవతో రాష్ట్రానికి కేంద్రం నుంచి ఇతోధిక ఆర్థిక సహకారం అందుతున్న అంశంపై పొలిట్‌బ్యూరో హర్షం వ్యక్తం చేసిందన్నారు.


సంక్షేమానికి పెద్ద పీట వేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు.. ఇచ్చిన మాట ప్రకారం రూ. 3వేల పింఛనును రూ. 4వేలకు పెంచారన్నారు. వికలాంగులకు రూ. 6 వేలు, శాశ్వత రోగులకు రూ. 15 వేలు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీయేనన్నారు. ప్రతినెలా 1న తెల్లవారకుముందే ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందచేస్తున్నామన్నారు.

మిగతా 3లో..



చైతన్యరథం

# గెలుపుతోనే సుస్థిరత



- ఏ ఎన్నికల్లోనైనా కష్టపడితేనే మంచి ఫలితాలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి సమన్వయంతోనే గెలుపు సాధ్యం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం దిశానిర్దేశం
- కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్

అమరావతి (చైతన్య రథం): ఎన్నికలు ఏవైనా.. గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ఎన్డీయే పక్షాలు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకుని పని చేయాలన్నాని సూచించారు. "తొలిసారి గెలిచిన, కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలి. రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పట్లేదు. గాడితప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నాం. ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలు, శ్రీకాకుళం- విజయనగరం- విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 27న ఎన్నికల పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ సందర్భంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచాం. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలి. చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దు. ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పనిచేయాలి. క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతోపాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలి' అని సూచించారు. ఈ ఎన్నికలు ఏపక్షంగా జరగాలని, ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని, ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించా లని, ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలల్లో ఇబ్బందులు అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నామని, ప్రజలకు ఇబ్బందిలేని పాలన సాగిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జాబ్ ఫస్ట్ విధానంతో నూతన ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకొచ్చామని, కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తెచ్చామని, ఈ పెట్టుబడుల ద్వారా 4,10,125 ఉద్యోగాలు యువతకు అందుతాయన్నారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నామని, ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్నికలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ పని చేయాలని చంద్రబాబు సూచించారు. కూటమికి యూటీఎఫ్ వినా మిగతా ఉపాధ్యాయ సంఘాల మద్దతుందని ఈ సందర్భంగా అభ్యర్థులు తెలిపారు.

## నేడు అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ - లబ్ధిదారులతో ముఖాముఖి

### ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ- ప్రజాప్రతినిధులతో సమావేశం

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్నమయ్య జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరి గన్నవరం విమానాశ్రయం చేరుకుని అక్కడ నుంచి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. హెలికాప్టర్‌లో 12.20 గంటలకు అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం మోట్లకట్ల గ్రామంలోని పీఎన్ కాలనీకి చేరుకుంటారు. రోడ్డు మార్గం ద్వారా 12.50 గంటలకు సంబేపల్లి కాస్పా సంతగేట్ కాలనీలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభించి జిల్లాలోని ప్రజాప్రతినిధులతో సమావేశమవుతారు. 1.50 గంటలకు కాలనీలోని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేస్తారు. అనంతరం 2.20 నుంచి 3.20 మధ్య లబ్ధిదారులతో సమావేశమవుతారు. తర్వాత హెలిప్యాడ్ వద్దకు చేరుకుని హెలికాప్టర్‌లో కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుని 3.50 గంటలకు తిరుగు ప్రయాణమవుతారు.



ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తా శుక్రవారం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసినప్పటి చిత్రం

## వైసీపీ హత్యాకాండపై.. ప్రత్యేక ట్రైబ్యునల్



2వ పేజీ తరువాయి..

ఏటా రూ.32 వేల కోట్లు పింఛన్లు ఇస్తున్నామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి.. భూములకు రక్షణ కల్పించామన్నారు. అన్న క్యాంటీన్లు పునరుద్ధరించామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక అన్న క్యాంటీన్ ఉండేలా పథకాన్ని విస్తృతం చేసేందుకు నిర్ణయించామన్నారు.

ఎన్నికలకు ముందు టీడీపీ మేనిఫెస్టోలో నాయకుడు చంద్రబాబు ప్రకటించిన 'సూపర్ సిక్స్' అమలు మొదలైందన్నారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా అందిస్తున్నామని, వచ్చే జూన్‌నాటికి మరో మూడు హామీల అమలుకు రంగం సిద్ధం చేసినట్టు మంత్రి అచ్చెన్న వివరించారు. తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవలాంటి హామీలు నెరవేర్చేందుకు పొలిట్‌బ్యూరో చర్చించిందన్నారు.

పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తోన్న గ్రీవెన్స్‌కు పుంఖానుపుంఖానులుగా వినతులు వస్తుండటంతో.. పార్టీ శ్రేణులతో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించలేని పరిస్థితి తలెత్తుతోన్న విషయాన్ని పొలిట్‌బ్యూరో చర్చించిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని.. ప్రతి శనివారం ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలే గ్రీవెన్స్ నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. అలాగే, ప్రతి శనివారం కేంద్ర కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌కు ఒక మంత్రి కచ్చితంగా హాజరయ్యేలా కార్యక్రమ రూపకల్పన జరిగిందన్నారు.

పార్టీకి వెన్నుముక అయిన బలహీనవర్గాలకు న్యాయం చేయడానికి కూటమి ప్రభుత్వం కంకణబద్ధమై ఉందన్నారు. గతంలో స్థానిక సంస్థల్లో అమలు చేసిన రిజర్వేషన్లను పూర్తిస్థాయి పునరుద్ధరించేందుకు న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించిందన్నారు. తగ్గిన పదిశాతం కోటా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతి అభివృద్ధికి కేంద్రం రూ.15 వేల కోట్లు, వైజాగ్ స్టీల్ ప్లాంట్ తరలిపోకుండా కాపాడి నిధులు సమకూర్చినందుకు పొలిట్‌బ్యూరో ధన్యవాదాలు తెలిపింది. ప్లాంట్ ప్రయివేట్‌పరం కాకుండా కాపాడి కేంద్రం నుంచి నిధులు సాధించిన ముఖ్యమంత్రి చంద్రబామకు ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్ర ప్రజల తరపున మంత్రి అచ్చెన్న కృతజ్ఞతలు తెలిపారు. ఇదొక అసాధారణ విజయంగా అభివర్ణిస్తూ.. దీంతో ఉత్తరాంధ్రకి మరిన్ని పరిశ్రమలు రానున్నాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలో రూ.పది లక్షల కోట్ల పారిశ్రామిక పెట్టుబడులు సాధించామని.. ఇప్పటికే సుమారు ఆరున్నర లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారయ్యాయని మంత్రి వివరించారు. ఈ ప్లాంట్లు పూర్తిగా నెలకొనేసరికి నాలుగు లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందన్నారు.

ఐదేళ్లలో వైసీపీ సాగించిన విధ్వంసం ఒక ఎత్తయితే.. కేంద్రం నుంచి రావాల్సిన నిధులనూ రాబట్టుకోలేకపోయిందని మంత్రి గుర్తు చేశారు. ఐదేళ్లలో ఒక్క పైసా తేలేదని, అరకొరగా వచ్చిన నిధులనూ దారి మళ్లించిందన్నారు. ఆ పరిస్థితిని సరిదిద్దుకుంటూ వస్తూనే.. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను కూటమి ప్రభుత్వం సాధిస్తోందని వివరించారు. రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిని ద్విగుణీకృతం చేశామని, ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన పాలనకు ఈ ఏడు నెలల కాలంలో వేసిన రోడ్లు నిదర్శనమన్నారు. గత టీడీపీ హయాంలో రైతులకు ఇచ్చే డ్రిప్, ఇరిగేషన్ స్ప్రింకర్లు, వ్యవసాయానికి పనికొచ్చే పనిముట్లు వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదు. మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి వెళ్లే పడవలు ఇవ్వలేదు. కోత కొడవళ్లు సైతం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలన్నింటినీ అమలుపరుస్తుంది. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనిపించుకుంటుంది. ఇంకా ప్రజలు ఆశించే విధంగా, ప్రజలు కోరుకునే విధంగా ప్రగతి సాధిస్తూ ముందుకెళ్తోందని మంత్రి అన్నారు. ఇకపై పొలిట్‌బ్యూరో అత్యధికంగా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించిందని, అలాగే రాష్ట్ర కమిటీ, అటు ఎమ్మెల్యేలతోనూ తరచూ సమావేశాలు నిర్వహించాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించినట్టు మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... పొలిట్‌బ్యూరో సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణంపైనా విస్తృతమైన చర్చ జరిగిందన్నారు. పార్టీ సభ్యత్వాలు కోటి దాటడంపై సంతోషం వ్యక్తం చేస్తూ.. పార్టీని మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లే అంశంపై పొలిట్‌బ్యూరో చర్చ జరిగిందన్నారు. భవిష్యత్‌లో ప్రతి 40 కుటుంబాలకు ఒట టీడీపీ కార్యకర్త ఉండేలా.. కుటుంబ సాధికార సభ్యత్వాల పునరుద్ధరణపై దృష్టి పెట్టాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించినట్టు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు

# అమ్మవారి ఆశీస్సులతో అంతా సుభిక్షం!



- రాష్ట్రాన్ని చల్లగా చూడాలని అమ్మవారిని కోరుకున్నా
- ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సీఎం పూజలు
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

పెనుగొండ (చైతన్య రథం): పెనుగొండ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆలయానికి 2600 ఏళ్ల చరిత్ర ఉందని, అమ్మవారిని వేడుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకమన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని సీఎం చంద్రబాబు శుక్రవారం దర్శించుకున్నారు. ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రికి ఆలయాధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన కలియుగ పార్వతీదేవిగా అమ్మవారిని భక్తులు కొలుస్తారు. అహింస, ఆత్మత్యాగం, శాంతి, ధర్మనిరతికి ప్రతిరూపం అమ్మవారు. దేశవ్యాప్తంగా ఆర్య వైశ్యులతోపాటు అన్ని వర్గాల ప్రజలు అమ్మవారిని కొలుస్తారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



### దేవుని వరం వాసవీ మాత దర్శనం

భగవంతుని ఆశీస్సులతో పెనుగొండ పాలకులైన కుసుమ శ్రేష్టి, కుసుమాంబ దంపతులకు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జన్మించింది. గుణవంతురాలైన వాసవిమాత సమాజంపట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించేవారు. రాజమహేంద్రవరాన్ని పాలించిన విష్ణువర్ధనుడు అనే రాజు వాసవీ అమ్మవారిని పెళ్లి చేసుకోవాలని భావించి ఆమె తల్లిదండ్రులను సంప్రదించారు. అమ్మవారు సహా 102మంది గోత్రికులు ఈ పెళ్లికి నిరాకరించారు. ఆగ్రహించిన విష్ణువర్ధనుడు దుర్భాషలాడాడు. తనవల్ల హింస జరగకూడదని, శాంతిని కాపాడాలనే సదుద్దేశంతో అమ్మవారు సహా 102మంది గోత్రికులు ఆత్మార్పణ చేశారు. అనంతరం మహిషాసుర మర్ధిని ఆలయంలో అమ్మవారి రూపంలో వాసవిదేవి దర్శనమిచ్చారు. అప్పటినుంచి ఆర్యవైశ్యులు అమ్మను దేవతగా కొలుస్తున్నారు. దేశవ్యాప్తంగా వాసవిమాతకు ఆలయాలున్నాయి. ఆలయంలో 90 అడుగుల అమ్మవారి విగ్రహం ప్రతిష్టించారు. ఏడు అంతస్తుల గాలిగోపురం కట్టారు. ట్రస్ట్‌ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకొచ్చిన దాతలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

### అమ్మవారి ఆశీస్సులతో అందిరికీ మంచి జరగాలి

వైశ్యులు నీతి, నిజాయితీలతో వ్యాపారం చేస్తారు. సంపాదించిన డబ్బులో కొంత ప్రజాసేవకు వినియోగిస్తారు. ఒకప్పుడు చిరు వ్యాపారాలకే పరిమితమైన వైశ్యులు ఇప్పుడు పెద్ద వ్యాపారాలు చేస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరుగుతుంది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించాము. 161 ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాము. ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే నా ధ్యేయం. స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్య సాధనలో ఆర్యవైశ్యులు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.





చైతన్యరథం

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే..

# డీఎస్సీ నోటిఫికేషన్

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వైసీపీ ఆందోళనలు విడ్డూరం
- రూ.3 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిన జగన్
- ఆ బకాయిలు మేము తీరుస్తున్నాం
- మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): డీఎస్సీ నోటిఫికేషన్‌పై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ ప్రక్రియ చేపడతామన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన శుక్రవారం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మార్చిలో డీఎస్సీ ప్రక్రియ ప్రారంభిం జూన్‌లోగా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వాలేనని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుంటున్నాం, ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. అన్ని నిర్ణయాల్లోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. విద్యా శాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు వింటున్నారని తెలిపారు. టీచర్ల బదిలీలు పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు.

### వైసీపీ ఆందోళనలు విడ్డూరం

జగన్ రెడ్డి రూ. 3 వేల కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి దిగిపోయారని మంత్రి లోకేష్ విమర్శించారు. మేము వచ్చాక రూ.800 కోట్లు చెల్లించాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉందని మంత్రి లోకేష్ మండిపడ్డారు.

జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య కచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి లోకేష్ వివరించారు.



## రాష్ట్రానికి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు అందచేయాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరుకున్నారు. దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడానికి జగజ్జనని పరమేశ్వరి కన్యక అవతారం దాల్చారు. తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవీ దేవి ఆత్మార్పణ చేస్తూ అగ్నిప్రవేశం చేశారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర కార్యక్రమంగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు జగన్ పాపమే



- దానిపై వైసీపీ ఆందోళనలు హాస్యాస్పదం
- శాప్ ఛైర్మన్ రవినాయుడు

ఆళ్లగడ్డ (చైతన్యరథం): విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఆందోళలనకు పిలుపు ఇవ్వటం వైసీపీ దివాళాకోరుతనానికి నిదర్శనమకి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విమర్శించారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి రవినాయుడు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టింది జగన్ రెడ్డేనని స్పష్టం చేశారు. తాను పెట్టిన బకాయిలపై తానే ఆందోళనలకు పిలుపు ఇవ్వటం జగన్ రెడ్డికే చెల్లిందని ఎద్దేవా చేశారు. దమ్ముంటే ఫీజు రీయింబర్సుమెంటుపై జగన్ ఇంటి ఎదుట ధర్నా చేయాలని వైసీపీ పేటీఎమ్ బ్యాచ్‌కు సవాల్ విసిరారు. గుడ్డిగా ప్రభుత్వాన్ని విమర్శించడమే వైసీపీ పేటీఎమ్ బ్యాచ్ పనిగా పెట్టుకుందని విమర్శించారు. విద్యార్థుల గొంతుకోసింది జగన్‌రెడ్డి కాదా, ఫీజు రీయింబర్స్‌మెంట్ చివరి 4 విడతలు చెల్లించకుండా బకాయిలు పెట్టింది జగన్ రెడ్డి కాదా అని సూటిగా ప్రశ్నించారు. వైసీపీ నేతలకు సిగ్గు, శరం ఉంటే జగన్‌కు వ్యతిరేకంగా పోరుబాట కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రజలు ఛీకొట్టినా సిగ్గు లేకుండా దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కూటమి ప్రభుత్వం తీరుస్తోందని స్పష్టం చేశారు. వైసీపీ బ్యాచ్ కలెక్టరేట్‌ల వద్ద ధర్నా చేస్తే తాము ఆధారాలతో వసామని రవినాయుడు అన్నారు.

## పట్టణాలకు దీటుగా

# గ్రామాల అభివృద్ధి

- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి స్పష్టీకరణ
- 374 మంది గిరిజనులకు భూ హక్కు పట్టాలు పంపిణీ
- సీఎస్ఆర్ నిధులతో నిర్మించే ఎస్టీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన
- మేదరమెట్లలో రూ.40 లక్షలతో నిర్మించిన రోడ్లు ప్రారంభం
- గుండ్లకమ్మలో 6 లక్షల చేప పిల్లలు వదులుతామని వెల్లడి
- వైసీపీ ఐదేళ్ల పాలనలో అంతా అస్తవ్యస్తం
- ఏడు నెలల్లో ఎంతో అభివృద్ధి చేశాం



అద్దంకి (చైతన్యరథం): పట్టణాలకు దీటుగా గ్రామాలనూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని మేదరమెట్ల గ్రామంలో గత 20 ఏళ్లుగా ఎటువంటి హక్కులూ లేకుండా జీవిస్తున్న 374 గిరిజన కుటుంబాలకు భూ హక్కు పట్టాలను శుక్రవారం మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. అదే విధంగా రూ.40 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. మరో రూ.40 లక్షల నిధులతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. దీనితో పాటు మేదరమెట్ల ఎస్టీ కాలనీలో సింథైడ్ ఫ్యాక్టరీ సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడంతో పాటు తాగునీటి సమస్యనూ తీర్చుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసి అభివృద్ధిని భ్రష్టు పట్టించారని విమర్శించారు. ఎస్టీ కాలనీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మేదరమెట్ల ఎస్టీ కాలనీలో ఇప్పటికే 180 కొత్త కరెంటు స్తంభాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎస్టీ కాలనీలోని అన్నికుటుంబాలకూ విద్యుత్ అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

### గ్రామాల్లోనూ సీసీ కెమెరాల రక్షణ...

మేదరమెట్ల గ్రామంలోనూ త్వరలోనే 30 సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అదే విధంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను విరగొట్టిన గత వైసీపీ ప్రభుత్వ నాయకులు.. ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు. గుండ్లకమ్మ గేట్లను బాగు చేయించి... అందులో సుమారు 6 లక్షల చేప పిల్లలను వదులుతున్నామన్నారు. గుండ్లకమ్మను నాశనం చేయడంతో చేపల వేట ఆధారంగా జీవించే కొన్ని కుటుంబాలు... గత ఐదేళ్లుగా ఈ ప్రాంతాన్ని విడిచి వలస పోవడం తనను బాధకు గురి చేసిందని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సంక్షేమ పెన్షన్లను పెంచడంతో పాటు పూర్తి స్థాయి వికలాంగులకు నెలకు రూ.15,000 పెన్షన్ ఇస్తున్నామన్నారు. అద్దంకి టౌన్‌లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు రూ.1.80 లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను కూడా పూర్తి స్థాయిలో బాగు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన పలువురు గ్రామస్థులు తమ సమస్యలను విన్నవించుకోగా... మంత్రి సానుకూలంగా స్పందించారు. మేదరమెట్ల గ్రామస్థులు తనకు రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చారని... ఎన్నడూ దానిని మరచిపోలేనని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదే విధంగా గత ఏడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని కూడా ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రెవిన్యూ, విద్యుత్ శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఇబ్బందులు తీర్చి ఆదుకోండి

- మంత్రి లోకేష్‌కు పలువురి వినతి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో సామాన్యులు, పార్టీ కార్యకర్తలను కలిసిన మంత్రి లోకేష్
- సమస్యలపై వినతిపత్రాల స్వీకరణ
- పరిష్కారానికి కృషిచేస్తామని హామీ



అమరావతి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం సామాన్యులు, పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పొలిట్‌బ్యూరో సమావేశం అనంతరం మంత్రి లోకేష్ కేంద్ర కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు.

అనారోగ్యంతో తన రెండో కుమారుడు, క్యాన్సర్ వ్యాధితో తన భార్య చనిపోయారని, కల్లుగీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్న తనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా బలిజపేట మండలం, బర్లి గ్రామానికి చెందిన చోడి గణపతిరావు విజ్ఞప్తి చేశారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని తనపై భౌతికంగా దాడి చేశారని, విచారించి తగిన న్యాయం చేయడంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించాలని కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం బ్రాహ్మణపల్లికి చెందిన బి.గురవయ్య విజ్ఞప్తి చేశారు.

నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని మూలాపేట శివగిరి కాలనీకి చెందిన తురక శాంతమ్మ విజ్ఞప్తి చేశారు.

ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన తనకు ఎలాంటి ఆధారం లేదని, ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని కొండేటి సుగణశేఖర్ కోరారు.

ఎలాంటి ఆధారం లేని తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని అనకాపల్లి జిల్లా గవరపాలెంకు చెందిన తోకల చల్లారావు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.
















## సోషల్ మీడియాలో అసభ్యపోస్టులపై కఠినచర్యలు

- ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు
- నూతన డీజీపీ హరీష్ గుప్తా

అమరావతి (చైతన్యరథం): సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టడం వ్యవస్థీకృత నేరంగా మారిందని.. అలాంటి వాటిపై ఉక్కుపాదం మోపు తామని ఏపీ నూతన డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా స్పష్టం చేశారు. ఏపీ కొత్త డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కుటుంబ సభ్యులతో కలిసి తన ఛాంబర్‌లోకి ప్రవేశించిన ఆయన,లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. నూతన డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు పోలీస్ ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు. తనకు డీజీపీగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం నిర్దేశించిన స్వర్ణాంధ్ర లక్ష్యం నెరవేర్చడంలో పోలీసు శాఖ తన వంతు బాధ్యత నిర్వహిస్తుందన్నారు.

గత ఏడు నెలల్లో పోలీసుశాఖలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు.. వాటి వినియోగంపై దృష్టి పెడతామన్నారు. సీసీటీఎన్ఎస్ (క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్)కు అనుసంధానం చేసి.. ఫేస్ రికగ్నిషన్ పరిజ్ఞానం ద్వారా నిందితులను త్వరగా గుర్తించేవిధంగా చర్యలు చేపడతామన్నారు.ప్రతిజిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటుచేస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ విధులను నిర్వర్తిస్తామన్నారు. పోలీసులకు మౌలిక వసతులు కల్పనపై దృష్టిపెట్టి వారి సంక్షేమానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.పోలీసులు ఆరోగ్యంగా ఉంటే మెరుగైన సేవలందించగలుగుతారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీనియర్ ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీకాలం శుక్రవారంతో ముగిసింది.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

- పర్యటనలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు
- అధికారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశం



సంబేపల్లి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పక్కాగా, పకడ్బందీగా ఉండాలని అధికారులను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. సంబేపల్లి మండలంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, భోజన వసతులు, ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ, తదితర కార్యక్రమాల ఏర్పాట్లను మంత్రి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు సందేపల్లి మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి హెలిపాడ్ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా సందేపల్లి మండలంలో ఆవిష్కరించే ఎన్టీఆర్ విగ్రహాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే వీఐపీలకు, అధికారులకు, తదితరులకు భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ దిగినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

## రథసప్తమి ఏర్పాట్లపై టీటీడీ సమావేశం

- పలు దర్శనాలు రద్దు చేస్తూ నిర్ణయం
- పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత
- చైర్మన్ బి.ఆర్.నాయుడు వెల్లడి



తిరుమల(చైతన్యరథం): రథసప్తమిని పురస్కరించుకుని ఏర్పాట్లపై టీటీడీ పాలక మండలి శుక్రవారం సమావేశమైంది. టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు ఏర్పాట్లపై నిర్ణ యాలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4న జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సమావేశం నిర్వహించాం. సప్త వాహనాలపై శ్రీవా రు తిరు మాడవీధుల్లో ఊరేగి దర్శనమిస్తారు. రథసప్తమి నాడు తెల్లవారుజామున 6.44 కు సూర్యోదయ గడియలు. ఈ గడియల్లో స్వామి వారిని సూర్యకిరణాలు తాకుతాయి. 2 లక్షల మంది వస్తారని అంచనా వేశాం. రథసప్తమి నాడు ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశాం. టైం స్లాట్ టికెట్స్ 3-5 వరకు రద్దు చేశాం. ప్రత్యేక ప్రవేశ దర్శనం కలిగిన భక్తులకు నిర్ణీత సమయంలో దర్శన భాగ్యం కల్పిస్తాం. 1250 మంది పోలీసులు, 1000 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం. పార్కిం గ్, అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. గ్యాలరీలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. చక్రస్నాన సమయంలో పుష్కరిణిలో గజ ఈతగాళ్లను నియమించాం. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్న పానీయాలు అందజేస్తాం. ఆలయ మాడ విధుల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేశాం. 8 లక్షల లడ్డూలు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో పెడుతాం. తిరుమలను విద్యుత్, పుష్పాలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతాం. మహాకుంభమేళాలో తప్పిపోయి న ఉద్యోగి కోసం టీటీడీ విజిలెన్స్, యూపీ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా విచారణ సాగుతోంది. తొక్కిసలాటపై జుడీషియల్ ఎంక్వయిరీ జరుగుతున్న సమయంలో మరో ఎంక్వయిరీ చేయకూడదని తెలిపారు.

## వ్యవస్థలు ధ్వంసం చేసి సిగ్గులేకుండా ధర్నాలా?

- వైసీపీ పాపాలపై మేమే ధర్నాలు చేయాలి
- అసర్ నివేదికపై ఏం సమాధానం చెబుతారు
- తప్పుచేసిన వారిని శిక్షించాలని ప్రజల ఆకాంక్ష
- విద్యావ్యవస్థను లోకేష్ గాడిలో పెడుతున్నారు
- పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



అమరావతి(చైతన్యరథం): అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసిన వైసీపీ ధర్నాలకు పిలుపునివ్వటం సిగ్గుచేటని మాజీ మంత్రి, తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తాము చేసిన పాపాలపై వైసీపీ నేతలే ధర్నాలు చేయటాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. వైసీపీ హయాంలో విద్యా వ్యవస్థ దుస్థితిపై అసర్ నివేదిక చూసి వైసీపీ నేతలు తలెక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. వైసీపీ అరాచకాలపై ధర్నాలు చేసే స్థాయిలో మేం ఉన్నాం.. కానీ ప్రభుత్వంలో ఉన్నందున చేయలేకపోతున్నాం.వైసీపీ విధ్వంసం చేసిన విద్యావ్యవస్థకు మంత్రిగా నారా లోకేష్ పునరుజ్జీవం పోస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే మార్చిలో 16వేల పైచిలుకు పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుంది. పాడుబడ్డ విద్యావ్యవస్థను లోకేష్ అనతి కాలంలోనే ప్రక్షాళన చేశారు. గత ప్రభుత్వంలో విధ్వంసాలు,అక్రమాలు చేసినవారిపై చర్యలకు రాష్ట్రమంతటా ఎదురు చూస్తుందని తెలిపారు. ఏ1,ఏ2 సహా మిగిలిన ఆనలు గురు,తప్పుచేసిన ఏ ఒక్కరినీ ఉపేక్షించకుండా కఠినచర్యలు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని గుర్తుచేశారు. మీడియాలో స్కామ్‌లతో సహ వైసీపీ అక్రమాలు, అవినీతి రోజూ వెలుగుచూస్తున్నాయి.వైసీపీ చేసిన అరాచకాలపై త్వరగా చర్యలు ఉండాలని మేం ధర్నా చేయాల్సిన పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు.

# ఏపీలో సాంకేతిక పాలనా విప్లవం!

డిజిటల్ సేవలు అందుబాటులోకి తెచ్చి.. పాలనకు సాంకేతిక అనుసంధానంతో ప్రజలకు సత్వర సేవలందించడమే లక్ష్యంగా అడుగులేస్తున్న సీఎం చంద్రబాబు ఆశయాన్ని ఐటీ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్నారు. ప్రతి పౌరుడు తన విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకొనేలా కూటమి ప్రభుత్వం మెరుగైన పౌర సేవలు అందించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడం అభినందనీయం. కాలు కదపకుండా, కాలయాపన లేకుండా, కాగితం అక్కరలేకుండా, కార్యాలయాలు అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే అవసరం లేకుండా సేవలు అందించడానికి సిద్ధమైంది ఏపీ ప్రభుత్వం. టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడంలో దేశంలోనే ముందుండే సీఎం చంద్రబాబు కలల రూపమే వాట్సాప్ గవర్నెన్స్! ప్రతి పౌరుడి చేతిలో ఉండే మొబైల్ ఫోన్‌నే పాశుపతాస్త్రంగా మార్చారు ఐటీ మంత్రి లోకేష్. వాట్సాప్ గవర్నెన్స్‌తో పౌర సేవల స్వరూపమే మారిపోనున్నది. పారదర్శక పాలనను హక్కుగా పొందేందుకు ప్రజలు కూడా ఎదురు చూస్తున్న తరుణంలో వారి ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వెయ్యాలని మంత్రి లోకేష్ నిర్ణయించడం అభినందనీయం. ఇండియాలో వాట్సాప్ పాలన ప్రారంభించిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. వాట్సాప్ ద్వారా 160 పౌర సేవలను అందించే విశిష్ట పథకం ఏపీలో ఆరంభమైంది. ప్రజలకు మెరుగైన సేవలు అందడంతోపాటు సమయం, డబ్బు ఆదా కావాలంటే వాట్సాప్ గవర్నెన్స్ ఉత్తమమని ఐటీ మంత్రి లోకేష్ ఆలోచనల నుంచి పుట్టిందే వాట్సాప్ గవర్నెన్స్!

రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా 'మన మిత్ర' ప్రజల చేతిలో ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన.. నినాదంతో వాట్సాప్ సేవలను ప్రారంభించారు ఐటీ మంత్రి నారా లోకేష్. ఇకనుంచి ప్రభుత్వ ధృవపత్రాలన్నీ 9552300009 నెంబర్ ద్వారా వాట్సాప్‌లో ఉచితంగా పొందవచ్చు. వాట్సాప్ ద్వారా అందించే సేవల్లో 80శాతం రియల్‌టైం గవర్నెన్స్‌లో పరిష్కారం కానున్నాయి. ప్రభుత్వం- ప్రజలమధ్య వారధి వాట్సాప్ గవర్నెన్స్ కానుంది. మొదటి విడతలో 161 సేవలను అందించనుండగా, భవిష్యత్తులో 500పైగా ప్రభుత్వ సేవలకు విస్తరించనున్నారు. తొలి విడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నాక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలలోని సేవలు అందించనున్నారు. సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకాలని ప్రభుత్వం నిర్ణయించడం శుభ పరిణామం. కుల ధ్రువీకరణ పత్రాల నుంచి విద్యార్హత సర్టిఫికెట్ల వరకు వాట్సాప్ ద్వారా సులువుగా పొందవచ్చు. ప్రజా సమస్యలను కూడా వాట్సాప్ నెంబర్‌కు తెలపవచ్చు. ప్రజా సమస్యలపై సంబంధిత శాఖలు స్పందించి పరిష్కరించనున్నాయి. విద్యార్థులకు ఇచ్చే విద్యార్హత సర్టిఫికెట్లపై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఏపీ గవర్నమెంట్ వెబ్‌సైట్‌కు ఆ లింక్ వెళుతుంది. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారముండదు. పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వాట్సాప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు 2024 అక్టోబరు 22న మెటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ పనిచేస్తుంది. దేవాదాయ శాఖలోని ప్రధాన దేవాలయాల్లో దర్శనాల టికెట్లు, గదుల బుకింగ్, డొనేషన్ల సేవలను అందించనున్నారు. రెవెన్యూ శాఖలో దరఖాస్తుల స్టేట్స్ ల్యాండ్ రికార్డులు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్లను జారీ చేయనున్నారు. మున్సిపల్ శాఖలో ఆస్తి పన్ను చెల్లింపులు, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు జారీకి నిర్ణయించారు. ఇతర శాఖల్లో యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రిసిటీ బిల్లులు తదితర సేవల్ని వాట్సాప్ పేమెంట్ వ్యవస్థ ద్వారా చెల్లింపులు చేసేందుకు అవకాశం కల్పించడం అభినందనీయం.

సర్టిఫికెట్లు, ధృవపత్రాలు, పన్ను చెల్లింపులువంటి అనేక రకాల పౌర సేవలు ఆన్‌లైన్ వ్యవస్థతో ముడిపడి వుంటాయి. వీటిని పొందేందుకు లంచాలు, అవినీతి, దళారుల ప్రమేయం తగ్గనున్నది. అట్లాగే ప్రభుత్వం సత్వర సేవలు పొందేందుకు అవసరమైన సాంకేతిక అంశాలపై ప్రజలకు అవగాహన పెంపొందించాల్సిన అవసరముంది. ప్రజలు కూడా అవగాహన పెంచుకుంటూ వాట్సాప్ సేవలను సమర్థంగా వినియోగించుకోవాలి. ఏదేమైనా ఇంతటి బృహత్తర పథకం కసరత్తును స్వల్పవ్యవధిలో మొదలు పెట్టడం ఐటీ మంత్రిగా లోకేష్‌కే సాధ్యమైంది.

2014-2019 మధ్యలో రాష్ట్ర ఐటీ, పంచాయతీ రాజ్ మంత్రిగావున్న లోకేష్ 'డిజిటల్ లీడర్ ఆఫ్ ఇండియా' అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డును న్యూఢిల్లీలో జరిగిన బిజినెస్ వరల్డ్ డిజిటల్ ఇండియా సమ్మిట్‌లో అందుకున్నారు.

అధునాతన టెక్నాలజీని వినియోగించి ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పనితీరు మెరుగుపరిచినందుకు లోకేష్‌కు ఆ అవార్డు దక్కింది. ఇప్పుడు కూడా ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ రంగాలలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో.. దృఢమైన కార్యాచరణతో ఐటీ అభివృద్ధికి మంత్రిగా లోకేష్ విశేష కృషి చేస్తున్నారు. సాంకేతికాంధ్రని దేశానికి దిక్సూచి చెయ్యాలన్న చంద్రబాబు స్వప్నాన్ని సాకారం చెయ్యడానికి నిరంతరం శ్రమిస్తున్నారు.

– నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం

# వైసీపీ నేతల భూకబ్జా యత్నం

- ప్రశ్నిస్తే రౌడీలతో దాడులకు వస్తున్నారు
- చర్యలు తీసుకోవాలని బాధితురాలి గోడు
- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు
- వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి



మంగళగిరి(చైతన్యరథం): అన్నవరం పంచాయతీలో ఉన్న తమ భూమిని 40 సంవత్సరాలకు పైగా సాగు చేసుకుంటుండగా గత ప్రభుత్వంలో వైసీపీకి చెందిన వారు అక్రమంగా తప్పుడు పత్రాలతో కబ్జా చేయాలని చూశారని విజయనగరం జిల్లా భోగాపురం మండలం తూడెం గ్రామానికి చెందిన డెక్కలి చిట్టితల్లి తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే తమపై రౌడీలతో దాడులకు వస్తున్నారని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, ఎమ్మెల్యే బడేటి చంటి అర్జీలు స్వీకరించారు.

– పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో రజకులకు కేటాయించిన స్థలంలో మాజీ సభాపతి కోడెల శివప్రసాదరావు సహకారంతో కళ్యాణ మండపాన్ని నిర్మించుకోవ డం జరిగిందని అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు తెలిపారు. అందులో తాము అవసరమైన ఫర్నిచర్ తాము సమకూర్చుకున్నాక రజక ఐక్యవేదికను ఏర్పాటు చేసుకో వడం జరిగిందని చెప్పారు. అందరూ టీడీపీకి సానుకూలంగా ఉండటంతో వైసీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కళ్యాణ మండపం తాళాలు పగులకొట్టి రాత్రికి రాత్రే ఫర్నిచర్‌ను దొంగిలించుకుపోయారని ఫిర్యాదు చేశారు. ఫర్నిచర్‌ను తీసుకెళ్లిన వారిలో చెరుకూరి వెంకటగిరి, మర్రిపూడి రాంబాబు, దావులూరి శ్రీనివాసరావు, కురిచే టి కోటేశ్వరరావు, ఇంకొల్లు మల్లిఖార్జునలు ఉన్నారని, వారిపై చర్యలు తీసుకుని పోయిన ఫర్నిచర్ తిరిగి ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు.

– తన మనవరాలైన అమిరున్‌ను సత్తెనపల్లికి చెందిన సయ్యద్ సుభాని కుమారుడు సయ్యద్ రఫీకి ఇచ్చి వివాహం చేయగా ఆరునెలల గడవకుండానే అదనపు కట్నం కోసం హతమార్చారని గుంటూరు జిల్లా తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన షేక్ మౌలాలి తెలిపారు. నిందితులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

– గుంటూరు జిల్లా గూంటూరులోని రెడ్డిపాలెంకు చెందిన చింతమనేని శ్రీనివాసరా వు విజ్ఞప్తి చేస్తూ.. తనకు అమ్మిన స్థలాన్ని మళ్లీ మరొకరికి అమ్మిన వ్యక్తులపై కేసు పెడితే పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని.. అక్రమార్కులను అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశాడు.

– కర్నూలు జిల్లా ఆదోని మండలం సంతెకుడ్లూరు గ్రామానికి చెందిన ఈరన్న విజ్ఞప్తి చేస్తూ.. గత 50 సంవత్సరాల నుంచి తాము సాగు చేసుకుంటున్న భూమిని తమ పేరుపై ఆన్‌లైన్ చేయమంటే అధికారులు పట్టించుకోవడం లేదని.. దయచేసి తాము సాగుచేసుకుంటున్న భూమి ఆన్‌లైన్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

– భూమి ఆక్రమణపై కోర్టులో కేసు నడుస్తున్నా ఆక్రమణదారుడు చదును చేసుకుంటున్నాడని.. అతనిపై చర్యలు తీసుకుని తమ భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం శేక్షానపల్లి గ్రామానికి చెందిన కె.తేజోనాథ్ వినతిపత్రం అందజేశాడు.

– కేంద్ర ప్రభుత్వం పూసల కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సుముఖంగా ఉన్నందున ఏపీ ప్రభుత్వం పూసల కులంపై బీసీ(ఏ) నుంచి ఎస్టీగా మార్చేలా అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని సంచార జాతుల సెల్ కన్వీనర్ అరబోలు చంద్రశేఖర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు.

– ఎస్సీలమైన తాము పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న భూమిపై అగ్ర కులా లకు చెందిన వ్యక్తుల కన్ను పడిందని.. తమ కుటుంబాన్ని చంపి భూమిని కొట్టేయాలని వారు యత్నిస్తున్నారని అన్నమయ్య జిల్లా కలికిరి మండలం మర్రికుంటపల్లి గ్రామానికి చెందిన ఎ.శ్రీనివాసులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశాడు.

– గత ప్రభుత్వానికి తొత్తులుగా ఉండి టీడీపీ కార్యకర్తలను తీవ్రంగా ఇబ్బంది పెట్టి అక్రమ కేసులు పెట్టిన సీఐలు బీమానాయక్, రామకోటయ్యలపై విచారణ జరి పించి చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా దర్శికి చెందిన నాలి మధు ఫిర్యాదు చేశారు.







# క్రీడారంగంలో విప్లవాత్మక మార్పులు

- సంస్థాగత మార్పులపై అధ్యయనం
- క్రీడావసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడి



నంద్యాల (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని, అందులో భాగంగానే దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టం చేశారు. నంద్యాలలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్ఏ) స్టేడియం, ఇండోర్ స్టేడియాలను తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎమ్‌డి ఫిరోజ్‌తో కలిసి శాప్ ఛైర్మన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా స్టేడియాలను పరిశీలించి జిల్లాలోని క్రీడల అభివృద్ధిపై డీఎస్డీఓ ఎన్‌వి రాజు, డీఎస్ఏ సిబ్బంది, కోచ్‌లతో చర్చించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ మైనారిటీ వెల్ఫేర్ మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్ సూచనల మేరకు నంద్యాల జిల్లాలో క్రీడల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. దానిలో భాగంగానే నంద్యాల డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం, ఇండోర్ స్టేడియాల్లోని కోర్టులు పరిశీలించామన్నారు. క్రీడారంగంలో సంస్థాగత మార్పులు, క్రీడల అభివృద్ధిపై పర్యవేక్షణ కోసమే రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నామన్నారు. క్రీడావసతుల లేమితో ఉమ్మడి కర్నూలు జిల్లా క్రీడా కారులు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారని, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా సదు పాయాల కల్పనకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. నంద్యాల డీఎస్ఏ స్టేడియం అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళిక లతో డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నామన్నారు. గతంలో నంద్యాలలో స్టేడియం నిర్మాణా నికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిం దని, అలాగే మైదానం నిర్వహణకు సైతం ఇబ్బంది లేకుండా షాపులు నిర్మించి ఆదాయ వనరులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించిందన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయన్నారు. జిల్లాలో క్రీడలు, క్రీడాకారుల దత్తతకు పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికుల సహకారం అవసరమన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడలు నిర్వీర్యమైపోయాయని, 26 జిల్లాల పర్యటనల్లోనూ 21 జిల్లాలో ఇదే దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్రం నుంచి అంతర్జాతీ య క్రీడాకారులను తయారుచేయడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమ న్నారు. స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. అర్బన్ ప్రాంతా ల్లో అకాడమీలు, ప్రతీ నియోజకవర్గం లోనూ క్రీడావికాస కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు.

# ఉమ్మడి జిల్లాలో రూ.8400 కోట్లతో జల్‌జీవన్ మిషన్ పనులు

## ఆత్మకూరు ప్రజల దాహార్తి శాశ్వత పరిష్కారమే లక్ష్యం : మంత్రి ఆనం



నెల్లూరు (చైతన్యరథం): ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన మంచి నీటిని అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. జల్ జీవన్ మిషన్ పనులపై ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాగునీటి సమస్యల పరిష్కారానికి తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ భగీరథ ప్రయత్నం చేస్తున్నారని మంత్రి అన్నారు. గ్రామీణ వ్యవస్థకు మెరుగులుదిద్దుతూ, తాగునీటి సౌకర్యాన్ని విస్తృతపరిచి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పంగా మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలకులు కేంద్రప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులను సద్వినియోగం చేసుకోలేదని, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వలేదని చెప్పారు. 10 నుంచి 15 శాతం ఇళ్లకు కూడా కొళాయి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన జల్‌జీవన్ పనులను రద్దుచేసి కొత్త డీపీఆర్‌లు తయారుచేసి ప్రతి ఇంటికి నీరు అందించేలా అధికారులకు ఆదేశాలిచ్చినట్లు మంత్రి చెప్పారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈలు, డిఇలు స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి పనులను ప్రతిపాదించాలని సూచించారు. థర్డ్‌పార్టీ కన్సల్టెన్సీలను కూడా ఏర్పాటుచేశామని, అధికారుల సమన్వయంతో వీరు పూర్తిస్థాయిలో నివేదిక తయారుచేయనున్నట్లు చెప్పారు. ఈ నివేదికను కేంద్రప్రభుత్వానికి పంపి పనులు మొదలుపెట్టను న్నట్లు చెప్పారు. 2011 సెన్సస్ ప్రకారం జిల్లా జనాభా 20.09లక్షలు కాగా 2058లో 27.52లక్షలుగా అంచనావేసినట్లు మంత్రి చెప్పారు. సోమశిల, కండలేరు జలాశయాల నీటిని వినియోగించుకుని ఉమ్మడి నెల్లూరుజిల్లాలో 2058 సంవత్సరం జనాభా అవసరాలకనుగుణంగా నీటిని అందించేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు.సోమశిల నుంచి 24 మండలాలకు 1.58 టిఎంసిలు, కండలేరు నుంచి 23 మండలాలకు 2.64 టిఎంసిల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపనున్నామన్నారు. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్న మంత్రి, జల్‌జీవన్ మిషన్ పథకాన్ని సంపూర్ణంగా వినియోగించుని ప్రతి పల్లెకు నీరందిస్తామన్నారు. మరో మూడేళ్లలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలుచేయనున్నట్లు చెప్పారు. అమృతధార-2 పేరుతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రూ. 8400 కోట్లతో ప్రజల దాహార్తి శాశ్వతంగా తీర్చడానికి బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆత్మకూరు పట్టణాన్ని అందమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని వచ్చే కాలంలో మరింత ఎక్కువగా ఆత్మకూరులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడ్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవ్, ఆర్‌డబ్ల్యుఎస్, సోమశిల, తెలుగుగంగ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, నెల్లూరుమున్సిపల్ పబ్లిక్‌హెల్త్. పంచాయతీరాజ్ ఎస్‌ఈలు వెంకటరమణ, వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, దేశ్‌నాయక్, గంగాధర్, మోహన్, అశోక్ కుమార్, జడ్పీ సీఈవో విద్యారమ, డీసీహెచ్ ఎస్ రమేష్‌నాథ్ ఆత్మకూరు ఆస్పత్రి సూపరెంటెండెంట్ కె శేషరత్నం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

---

### నీలంరాజు బంగారు పతకం

## రాష్ట్రానికి గర్వకారణం

**- మంత్రి లోకేష్ అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): నేషనల్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెయిట్ లిఫ్టర్ కే నీలం రాజుకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో 67కిలోల బరువు విభాగంలో నీలం రాజు బంగారు పతకం సాధించారు. రాష్ట్రానికి చెందిన నీలంరాజు బంగారు పతకం సాధించడం మనందరికీ గర్వకారణం అని మంత్రి లోకేష్ అన్నారు. ఏపీ నుండి వస్తున్న ప్రతిభకు నిజమైన నిదర్శనం అన్నారు. రాష్ట్ర క్రీడాకారులు ఇదే విధంగా రాణిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు.

## 'నీ విజయం.. తెలుగువారు గర్వించదగ్గది'



అమరావతి (చైతన్య రథం): ఉత్తరాఖండ్ వేదికగా జరుగుతున్న 38వ జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ఏపీ క్రీడాకారుడు అత్యుత్తమ ప్రతిభకనబర్చడం పట్ల శాప్ ఛైర్మన్ రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. గుంటూరుకు చెందిన కె.నీలరాజు వెయిట్ లిఫ్టింగ్ 67 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుడికి ఫోన్ ద్వారా శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. నీలరాజు విజయం తెలుగువారు గర్వించదగ్గ విషయమన్నారు.

---

# పెద్దిరెడ్డినీ వదిలేది లేదు

- మంత్రి కుటుంబంపైనా చర్యలు
- మంత్రి అనగాని సత్యప్రసాద్



తిరుపతి (చైతన్యరథం): మదనపల్లె తహసీల్దార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరుగుతుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ కబ్జాల గురించి అందరికీ తెలిసిందేనని చెప్పారు. శుక్రవారం తిరుపతిలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. మంత్రి హోదాలో సొంత జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోనూ భూములు కబ్జా చేశారని సంచలన ఆరోపణలు చేశారు. మంగంపేట అటవీ భూములు పెద్దిరెడ్డి దేనికి వాడుకుంటున్నారో అర్థం కావడం లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. గెస్ట్‌హౌస్ కోసమా లేక ఎర్రచందనం అక్రమ రావాణా కోసమా అన్నది తేలాల్సి ఉందన్నారు. మంగళం పేట అటవీశాఖ భూ ఆక్రమణలపై రెండు వారాల వ్యవధిలో నివేదిక వస్తుందని తెలిపారు.అధికారులతో పాటు పెద్దిరెడ్డి కుటుంబంపైనా చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. మదనపల్లె సబ్ కలెక్టర్ అగ్ని ప్రమాద ఘటనపై వేగంగా దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందే వైసీపీ ప్రభుత్వం అని ఆరోపించారు. వైసీపీ చేసిన అప్పులను తమ ప్రభుత్వం కడుతుందని అన్నారు. ఫీజుల మీద ధర్నా చేయడానికి వైసీపీకి అర్హత ఉందా అని ప్రశ్నించారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎంపిక ప్రజాస్వామ్యం ప్రకారం పద్ధతిగా సాగుతుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# చంద్రబాబు పాలనలో దేశానికి దిక్సూచిగా రాష్ట్రం

- దేశంలోనే తొలిసారిగా ఏపీలో వాట్సప్‌తో పౌర సేవలు చారిత్రాత్మకం
- ఐటీ శాఖ మంత్రిగా నారా లోకేష్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారు
- సాంకేతిక విప్లవంలో 'మన మిత్ర' ఓ సంచలనం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్



అమరావతి (చైతన్యరథం): సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా ఐటీ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు, టీడీపీ గిరిజన నేత డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఐటీ మంత్రి నారా లోకేష్ వాట్సాప్ ద్వారా 161 పౌర సేవలు ప్రారంభించిన నేపథ్యంలో కొండారెడ్డి మాట్లాడుతూ.. నాడు ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఐటీ రంగంలో హైటెక్ సిటీని నెలకొల్పి ఐటీ రంగంలో లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించిన చంద్రబాబు నాయుడి ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ప్రజలకు విస్తృత రీతిలో పౌరసేవలు అందించే విధంగా మంత్రి నారా లోకేష్ అనేక విప్లవాత్మక విధానాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. విద్యా, ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రంలో పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ అనేక నూతన విధానాలను లోకేష్ తీసుకొస్తున్నారని కొనియాడారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పౌర సేవలను మరింత సులభతరం చేస్తూ దేశంలోనే మొట్టమొదటిసారిగా వాట్సాప్ ద్వారా వివిధ రకాల పౌర సేవలను అందించడం అత్యద్భుతం. నాడు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు హైదరాబాదును ఐటికి హబ్ గా నిలిపితే నేడు నవ్యాంధ్రప్రదేశ్‌లో నారా లోకేష్ ఏపీని ఏఐకి హాబ్‌గా నిలుపుతున్నారు. "మనమిత్ర" పేరుతో వాట్సప్ ద్వారా పౌర సేవలను అందించే కార్యక్రమం ఇందుకు ఒక నిదర్శనం. గత వైసీపీ పాలన.. రాక్షస పరివారంతో విపక్షాలపై బూతులు, అల్లర్లు, హింసాకాండలే అజెండాగా కొనసాగితే... నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా పాలన కొనసాగుతోంది. యువనేత లోకేష్ రెండు సంవత్సరాల క్రితం చేసిన యువగళం పాదయాత్ర యువత భవిష్యత్తుకు భరోసాగా నిలిచింది. యువ గళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్న తీరును రాష్ట్ర యువత గమనిస్తోంది. ఇప్పటికే ఆరు లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చి యువత కలలకు రెక్కలు తొడుగుతున్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి ఓటు వేసిన ప్రతీ పౌరుడు గర్వపడే రీతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన ఉందని నరహరి పేర్కొన్నారు.

# వాట్సప్ పాలన రాష్ట్ర ప్రజలకు వరం

● మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్‌పై బొబ్బిలి చిరంజీవులు హర్షం



బొబ్బిలి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో రాష్ట్ర ప్రజలకు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 161 సేవలను అందించేందుకు ముందుకు రావడం రాష్ట్రప్రజలకు వరంలా మారనుందని మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. బలిజిపేటలో శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ విధానం వల్ల ప్రజలకు సులభంగా ధ్రువపత్రాలు, విద్యుత్తు, దేవాదాయ, రెవెన్యూ, పురపాలక, ఆర్టీసీ సేవలతోపాటు వినతులు స్వీకరించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రపంచంలోనే ఏపీ వీటిని అమలు చేసిన తొలిరాష్ట్రంగా చరిత్ర పుటల్లోకి ఎక్కిందన్నారు.

గత ముఖ్యమంత్రి జగన్ పది లక్షల వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖామంత్రి లోకేష్ లు వారం రోజుల పర్యటనలో దావోస్ పర్యటనకు వెళ్లి రాష్ట్రానికి 44వేల 778వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి, 19వేల 580 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో నాలుగింటిని ఇప్పటికే అమలు చేశారని, సామాజిక పింఛన్ల భృతి పెంపు, వికలాంగుల పింఛను పెంపు, మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ, రైతు భరోసాలో భాగంగా 24 గంటల్లోగా ధాన్యం బిల్లుల చెల్లింపులు చేపట్టి రైతులకు అండగా నిలిచారన్నారు.

కళాశాలల స్థాయిలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. విద్యాశాఖలో 117 జీవోను రద్దు చేసేందుకు క్యాబినెట్లో ప్రవేశపెట్టి ఒకే యాప్ ద్వారా విద్యాశాఖకు చెందిన అన్ని సేవలను అమలు చేసేందుకు లోకేష్ ప్రత్యేక కృషి చేశారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వావిలపల్లి రామకృష్ణ, శేషపు నారాయణరావు, ఎ. నారాయణరావు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



పరవాడ (చైతన్యరథం): పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని కోస్టల్ వేస్టు మేనేజ్మెంట్ ప్రాజెక్టు ఏపీ ప్రోషిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్ కుమార్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ మంచి లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలనకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో సీజ్ చేసిన గంజాయిని అడవుల్లోని బహిరంగ ప్రదేశాల్లో దహనం చేయడం వలన పరిసర గ్రామాల ప్రజలకు సమస్యలు తలెత్తేవని, ఆ విధానానికి స్వస్తి చెప్పి ప్రస్తుతం ఫార్మాసిటీలోని ఇన్సినరేషన్ ప్లాంటులోని శాస్త్రీయపద్ధతిలో దహనం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశాఖ ఉమ్మడి జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి, విశాఖ, అనకాపల్లి జిల్లాల అసిస్టెంట్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గీతం వర్సిటీలో ముగిసిన యువజనోత్సవాలు



విశాఖపట్నం (చైతన్యరథం): గీతం డీమ్డ్ వర్సిటీ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన (జెమ్) 2025 జాతీయస్థాయి యువజనోత్సవం శు క్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేత విద్యార్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ముంబయి) ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథన్, డీన్ ఆచార్య రాజాపణిపప్పు, కన్వీనర్ డాక్టర్ బి. కృష్ణకుమారి నగదు బహుమతులు ధ్రువపత్రాలు అందజేశారు. వాణిజ్యవిద్యలో యువత నైపుణ్యాల్ని పెంపొందించుకుని భవిష్యత్తులో ఉన్నతస్థానాల్లో! స్థిరపడేలా పలు ముఖ్యాంశాలపై వీరు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు వివిధ భంగిమల్లో చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఇన్చార్జి డైరెక్టర్ డాక్టర్ కె. లుబ్జానిహార్, సీఈవో ఎస్. మిశ్ర, కె. చెర్రిహేడ్స్ తదితరులు పాల్గొన్నారు.

# అరకు లోయలో సందడే సందడి

● అరకు లోయలో ప్రారంభమైన చలి ఉత్సవాలు... సందడి చేసిన అధికారులు

● తొలిరోజు 5కె రన్... ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న పారా గ్లైడింగ్, ఎయిర్ బెలూన్



అరకు (చైతన్యరథం): ఆ కుర్చీని మడత పెట్టి అంటూ.. ఓ యువ ఐఏఎస్ స్టెప్పులకు అందరూ ఫిదా అయ్యారు.. అరకు లోయలో సందడే సందడి.. చలి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.. తొలిరోజు ఉదయం 5కే రన్‌తో ప్రారంభమై.. ఆ తర్వాత డోలు వాయించి లాంఛనంగా ప్రారంభమయ్యాయి.. ఒకవైపు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే ప్రదర్శనలు.. మరోవైపు అడ్వెంచర్ టూరిజంలో భాగమైన హాట్ ఎయిర్ బెలూన్, పారా గ్లైడింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక హెలిజాయ్ రైడ్‌కు సందర్శకులు క్యూ కట్టారు. తొలిరోజు సాయంత్రం గిరిజన కళాకారుల కార్నివాల్ కలర్ ఫుల్‌గా సాగింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాలు, వాయిద్యాలతో కళాకారులు కార్నివాల్ చేశారు. కారనివాల్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ పిఓ అభిషేక్ ప్రారంభించారు. తమిళనాడు, మణిపూర్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, నాగాలాండ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 18 గిరిజన సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేశారు. మ్యూజియం నుంచి ప్రధాన వేదిక వరకు ప్రదర్శనలు నిర్వహించారు. కొయ్యబూర నృత్యం, కొమ్ము డాన్సులు ఆకట్టుకున్నాయి. కార్నివాల్ సందర్భంగా యువ ఐఏఎస్‌లు సందడి చేశారు. కళాకారులతో కలిసి కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ పిఓ అభిషేక్, సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సాంప్రదాయ నృత్యాల్లో పాల్గొన్నారు. పి ఓ అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ డోలు వాయించి ఉత్సాహం పెంచారు. ఇక ఐటీడీఏ పీవో అభిషేక్ అయితే.. మరో అడుగు ముందుకేసారు. సినీ పాటలకు లయబద్ధంగా స్టెప్పులు వేస్తారు. కుర్చీ మడతపెట్టి సాంగ్.. వినిపించగానే ఫుల్ జోష్‌తో డాన్స్ చేశారు. 'రాను రాను అంటుంది చిన్నదో..' కూడా తమదైన స్టైల్‌లో డాన్స్ చేసి అందరిని ఆకట్టుకున్నారు.

# గిరిజన కాఫీ రైతులకు రూ.50 లక్షల బోనస్



పాడేరు (చైతన్యరథం): చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్‌కు కాఫీ పండ్లు విక్రయించిన గిరిజన రైతులకు రూ.50 లక్షల మేర బోనస్ చెల్లిస్తున్నామని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ తెలిపారు. తన కార్యాలయంలో మ్యాక్స్ సంస్థ ప్రెసిడెంట్, సెక్రటరీ, డైరెక్టర్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాఫీ పండ్లను రైతులకు కిలోకు రూ.44 చొప్పున చెల్లించామని, అదనంగా మరో రూ.8 బోనస్‌గా చెల్లిస్తున్నామన్నారు. గతేడాది చెల్లించిన బోనస్ కంటే రెట్టింపు బోనస్‌ను రైతులకు అందిస్తున్నామన్నారు. అలాగే మ్యాక్స్ ద్వారా ఇప్పటి వరకు 621 టన్నుల పార్చిమెంట్ కాఫీని ఐటీసీకి విక్రయించామని, ప్రతి రైతుకు బోనస్‌ను పారదర్శకంగా చెల్లిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏపీవోలు వీఎస్ ప్రభాకరరావు, ఎం.వెంకటేశ్వరరావు, కాఫీ ఏడీ అప్పలనాయుడు, చింతపల్లి మ్యాక్స్ అధ్యక్ష,కార్యదర్శులు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతులందరికీ పరిహారం అందిస్తాం



టెక్కలి (చైతన్యరథం): మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పరిధిలోని చెట్లకు సంబంధించి అర్హులైన బాధిత రైతులందరికీ పరిహారం అందజేస్తామని ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి తెలిపారు. టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పరిధిలోని రైతులకు సంబంధించిన జిరాయితీ, రెవెన్యూ, పోరంపోగు పరిధిలో పడిన చెట్లకు పరిహారం అందించాలని రైతులు ఆర్డీవోను కలిసి కోరారు. తాము పెంచిన చెట్ల వల్ల ఫలసాయం పొందుతున్నామని, చెట్లు ఉన్నచోట డ్రెడ్జింగ్ పనుల వల్ల ఉప్పునీరు వస్తుండడంతో నష్టం వాటిల్లుతుండ డంతో ఆదుకోవాలని రైతులు అప్పలస్వామి, గణేష్, సింహాచలం కోరారు. ఇప్పటికే రెవెన్యూ పోరంపోగులో ఉన్న చెట్టుకు రూ.1,300లు, రెవెన్యూ పరిధిలో ఉన్న చెట్టుకు రూ.2,600లు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదన చేశామని, నిధులు మంజూరైతే బాధితులకు అందజేస్తామని ఆర్డీవో తెలిపారు.

# అరోగ్య సమస్యలపై సకాలంలో స్పందించాలి



కొమరాడ (చైతన్యరథం): వైద్య సిబ్బంది ఆరోగ్య సమస్యలపై సకాలంలో స్పందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి టి.జగన్మోహనరావు సూచించారు. చంద్రంపేట గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఆరోగ్య సర్వేలు చేపడుతున్న తీరుపై ఆరా తీశారు. ప్రస్తుతం కొనసాగుతున్న లెప్రసీ, ఎన్సీడీ, స్కూల్ హెల్త్, అంగన్‌వాడీ సర్వే, స్క్రీనింగ్ ఏ మేరకు పూర్తి చేశారో ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. వారికి అం దుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. కిల్కారీ మొబైల్ సేవలపై అడిగి తెలుసుకున్నారు. పిల్లల టీకా తేదీలను కార్డులో తనిఖీ చేసి వైద్య సిబ్బంది సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు వేయిస్తున్నారా అని అడిగారు. ఈ కార్యక్రమంలో ఎపెడిమిక్ ఈవో సత్తిబాబు, సూపర్‌వైజర్ నిర్మల, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడిన తణుకు ఎస్సై మూర్తి

తణుకు (చైతన్యరథం): విధుల నిర్వహణలో ఉన్న ఓ ఎస్ఐ పోలీస్ స్టేషన్‌లోనే గన్‌తో కాల్చుకుని ఆత్మహత్య పాల్పడిన ఘటన పశ్చిమగోదావరి జిల్లా తణుకులో శుక్రవారం (జనవరి 31) ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో ఎస్సై ఏజీఎస్ మూర్తి తణుకు రూరల్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల ఆయనపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. గేదెల అపహరణ కేసులో ఎస్సై మూర్తిపై పలు ఆరోపణలు రావడంతో ఆయన్ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ప్రస్తుతం ఆయన వీఆర్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో తనపై వచ్చిన ఆరోపణల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఎస్సై మూర్తి శుక్రవారం ఉదయం స్టేషన్‌కు వచ్చారు. పెనుగొండలో సీఎం పర్యటన బందోబస్తుకు వెళ్లే క్రమంలో స్టేషన్‌కు వచ్చిన ఆయన కొంతసేపు కూర్చొని.. ఆ తర్వాత బాత్‌రూమ్‌లోకి వెళ్లి.. తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని సూసైడ్ చేసుకున్నాడు. దీంతో అప్రమత్తమైన పోలీసు సిబ్బంది ఆయనను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మూర్తి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆస్పత్రి వద్దకు చేరుకున్న కుటుంబసభ్యులు మూర్తి మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు.



# నేటి నుంచి వంతుల వారీ విధానంలో సాగునీరు విడుదల



భీమవరం (చైతన్యరథం): దాళ్వాలో వంతుల వారీ విధానంలో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సాగు నీటిని విడుదల చేయనున్నారు. జిల్లాలోని 11 ప్రధాన కాల్వలను రెండు భాగాలుగా విభజించి రెండు విడతలుగా నీటిని అందిస్తారు. విడతకు ఆరు రోజుల చొప్పున విడుదల చేస్తారు. ఇప్పటికే దాళ్వా సాగు నాట్లు చివరి దశకు చేరుకున్నా యి. 2.20 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మరో ఐదు వేల ఎకరాలు రెండు, మూడు రోజుల్లో పూర్తవుతాయని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. మొదటిరోజు ఉదయం ఆరు గంటల నుంచి ఆరో రోజు ఉదయం ఆరు గంటల వరకు ఒక వంతు, ఏడో రోజు ఉదయం ఆరు గంటలనుంచి 13వ రోజు ఉదయం ఆరు గంటల వరకు రెండో వంతు (టర్న్ సిస్టం) విధానంలో నీటిని అందిస్తారు.

# సీఎం చంద్రబాబునాయుడుకు ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు

కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకల్ని రాష్ట్ర పండుగ ప్రతిపాదించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఆర్యవైశ్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు తటవర్తి రాంబాబు అన్నారు. పట్టణంలోని సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారి ఆత్మ ర్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు లలిత సహస్ర పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మహంకాళి శ్రీనివాసరావు, ఆర్ సుబ్బారావు, మద్ది సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాగా శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించారు.

# పిఠాపురం పాదగయలో మహాశివరాత్రి ఉత్సవాలు

పిఠాపురం (చైతన్యరథం): పిఠాపురం పాదగయ క్షేత్రంలో జరగబోయే మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓఎస్టి మధుసూదన్ సమీక్ష నిర్వహించారు. శు క్రవారం ఆలయానికి వచ్చిన ఆయనకు ఈవో జగన్మోహన్ శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఆయనకు క్షేత్ర విశిష్టతను తెలిపారు. అనంతరం ఆలయంలో వేంచేసి ఉన్న దత్తాత్రేయ, స్వామి కుక్కుటేశ్వర స్వామి, రాజరాజేశ్వరి అమ్మవారు, అదోశక్తి పీఠం పురుహూతిక అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఓఎస్డ్ సమీక్ష నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలో అధికారులు అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పాదగాయ పుష్కరణలో నీరు మళ్లించాలని తెలిపారు. విద్యుత్తు తాగునీరు పనులు మున్సిపాలిటీ అధికారులు చూసుకోవాలని చెప్పారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు.

# నరసరావుపేట పట్టణంలో పారిశుధ్య కార్యక్రమం

నరసరావుపేట (చైతన్యరథం): పట్టణంలో 17వ వార్డు వరవకట్ట నందు పారిశుధ్య కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గ శ్యాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. వార్డులోని రోడ్లను ఊడ్చారు కాలువలను శుభ్రం చేశారు. స్థానికులతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పారిశుధ్య కార్యక్రమలు చేస్తున్నామని, ఎక్కడ చెత్త చదారం లేకుండా పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం కోసమే ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ అనే కార్యక్రమన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నరసరావుపేటలో ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని అన్నారు. నియోజకవర్గాన్ని పారిశు ధ్య నిర్వహణలో ఆదర్శంగా మార్చుకునేందుకు ప్రతిఒక్కరు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పట్టబద్రుల ఎన్నికలపై సమీక్షా సమావేశం



నిడదవోలు (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు రాజమండ్రి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు కె.ఎస్.జవహర్, ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, నిడదవోలు మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు, ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్ధి పెరాబత్తుల రాజశేఖరం అద్వర్యంలో ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ కూటమి అభ్యర్ధి ఎన్నికల ప్రచారశైలి కార్యక్రమం నిర్వహించారు. పూర్వపు ఉభయగోదావరి జిల్లాల పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్ధి రాజశేఖర్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు కేఎస్ జవహర్ అన్నారు. నిడదవోలు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, గఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్ధి పెరాబత్తుల రాజశేఖరం తదితరులు పాల్గొన్నారు. కూటమి అభ్యర్ధి ఎన్నికల ప్రచార శైలి, అభ్యర్ధి విజయం కోసం అనుసరించవలసిన వ్యూహాలపై చర్చించారు.

# సామూహిక ఎలుకల నివారణ అవసరం

నిడదవోలు (చైతన్యరథం): మండలం సమిశ్రగూడెం రైతుసేవా కేంద్రం వద్ద శు క్రవారం నిర్వహించిన సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు పాల్గొన్నారు. ఆయన రైతులతో మాట్లాడుతూ ఎలుకలు చాలా తెలివైనవి అని, వాటి నివారణకు రైతులందరూ కలిసి సామూహికంగా ఒకేసారి నివారణ చర్యలు చేపట్టి నట్లయితేనే వాటిని నివారించటం సాధ్యపడుతుందని కాబట్టి ప్రభుత్వం వారు నిడదవోలు మండలం అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఉచితంగా పంచి పెడుతున్న ఈ ఎలుకల మందును రైతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఎలుకల నివారణకు మందు పెట్టే పద్ధతే కాకుండా భౌతిక పద్దతులైన పొగ పెట్టించడం, మనుషులచే పట్టించడం ఎలుకల బోనులు అమర్చటం వంటి అనేక ఇతర పద్ధతులను కూడా అనుసరించాలని తెలిపారు. గతంలో ఎలుకల నివారణకు నల్లరంగు మందైన జింక్ పాస్పెట్ వాడేవారిని దానివలన ఎలుకలు ఆ మందు పట్ల విముఖత చూపించేవని, కానీ ప్రస్తుతం తెల్ల రంగు బ్రోమోడయలోన్ అనే మందును ప్రభుత్వం వారు ఉచితంగా సరఫరా చేస్తున్నారని దీని వలన ఎలుకలకు ఎటువంటి అనుమానం రాకుండా మందు తిన్న 24 గంటల తరువాత మాత్రమే అవి చనిపోతాయని దీనివల్ల మిగతా ఎలుకలు బెదిరిపోకుండా మందును తినటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మండల అధికారి జి. సత్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు మాధవన్, శివనాగు, రైతులు పాల్గొన్నారు

# హెల్మెట్ భారం కాదు... బాధ్యత



రాజమహేంద్రవరం (చైతన్యరథం): హెల్మెట్ ధరించడం భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్‌బీఎం.మురళీకృష్ణ అన్నారు. జిల్లా పోలీస్, జిల్లా రవాణాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్పీ నరసింహకిశోర్ ఆదేశాల మేరకు మహిళా పోలీసులు, సిబ్బంది కలిపి హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ, జిల్లా ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ సురేష్ బాబు జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీ నగరంలో జెఎన్ రోడ్డు, రామా లయం సెంటర్, ముగ్గుపేట సెంటర్, అజాద్‌చౌక్, దేవిచౌక్ సెంటర్, కంబాలచెరువు మీదుగా చిరంజీవి బస్టాండ్ వరకు సాగింది. అనంతరం మానవహారం నిర్వహించారు. బైక్‌లు, స్కూటీలపై హెల్మెట్ లేకుండా వెళ్లేవారిని ఆపి వారికి మరాద్యగా గులాబి ఇచ్చి హెల్మెట్ ఆవ శ్యకతను వివరించారు. హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. కార్యక్రమం లో ఎస్‌బీ డీఎస్పీ బి.రామకృష్ణ, ఎస్‌బీ సీఐ ఏ.శ్రీ నివాసరావు, ట్రాఫిక్ సీఐ-1 నబీ, సీఐ-2 సీహెచ్ సూరిబాబు, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ కె.మంగాదేవి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నుంచి ఎలోవోసి అందజేత



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అమృతలూరు మండలం, ఇంటూరు గ్రామానికి చెందిన గుమ్మడి శ్యాంసన్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్‌ని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్‌వోసీ రూపంలో రూ.1,00,391 మంజూరు చేశారు. మంజూరు అయిన మొత్తాన్ని గుమ్మడి శ్యాంసన్ కుటుంబసభ్యులకు చెక్ రూపంలో నక్కా ఆనందబాబు అందజేశారు.

## ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం శ్రీ కన్యకాపరమేశ్వరి



హనుమాన్‌జంక్షన్(చైతన్యరథం): ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం కాపాడటం కోసం అగ్నిప్రవేశం చేసి.. ఆత్మార్పణ చేసుకున్న చల్లని తల్లి వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారని గన్నవరం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమాన్‌జంక్షన్‌లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో అధికార కార్యక్రమంగా నిర్వహించామని చెప్పారు. వాసవి కన్యకామ్మవారి ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం శ్రీ కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో జరిగిన చతుర్థ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. బొమ్మిశెట్టి రామారావు కమిటీ అధ్యక్షుడిగా, వెత్సా వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా, తదితరులు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింప చేస్తున్న చంద్రబాబు

### ●పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తోందని టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధాప్య, వితంతు పింఛన్లు 3 నుంచి 4 వేలుకి పెంచారని, దివ్యాంగులకు రూ.3,000గా ఉన్న పెన్షన్ రూ.6,000లకు పెంచడం జరిగిందన్నారు. మంచానికి పరిమితమైన వారికి వ్యాధిని బట్టి గతంలో రూ.3,000 నుంచి రూ.5,000 మాత్రమే ఇచ్చేవారని, దాన్ని చంద్రబాబునాయుడు రూ.15 వేలకు పెంచారని గుర్తుచేశారు. పింఛనుదారులకు నెలకు రూ.2,700 కోట్లు అందిస్తూ పింఛనధారులకు చంద్రబాబు అండగా నిలిచారని అన్నారు. సూపర్ సిక్స్ పథకం అమలు చేయాలని చంద్రబాబు లక్షమని, అందులో భాగంగా దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరిగిందన్నారు. ఉగాది నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తారని తెలిపారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500, తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు ఏడాదికి 15,000 రూపాయలు ఇచ్చే సంక్షేమాన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఐదేళ్ల పాలనలో పట్టించుకోకుండా వదిలేసిన టిడ్కో గృహాలను పూర్తి చేసేందుకు పనులు జరుగుతున్నాయని, త్వరలోనే లబ్ధిదారులకు అప్పగించినట్లు తెలియజేశారు. అర్హులైన పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం వల్ల ఎంతో మంది పేద వర్గాలకు సొంత ఇంటి కల సహకారం చేశారని తెలిపారు. ఉద్యోగమేళాలు నిర్వహించడం, వివిధ ప్రైవేట్ సంస్థలు రాష్ట్రంలోకి తీసుకురావడం వల్ల గడిచిన ఏడు నెలల్లోనే లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావడం వల్లే మాకు ఉద్యోగాలు వస్తున్నాయని నిరుద్యోగులు, యువత ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ ఓ సంజీవని : భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడి వైద్యానికి సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్... అచ్చంపేట మండలం కొండూరుకు చెందిన 11 సంవత్సరాల బాలుడు జూనుబోయిన నాగ వెంకట్ కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. వైద్యం అందించేందుకు 18 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో బాలుడి తల్లిదండ్రులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను సంప్రదించారు. బాలుడికి సహాయాన్ని అందించాలని ఇటీవల ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫారసు లేఖ రాశారు. ఎమ్మెల్యే చొరవతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షలు మంజూరైయ్యాయి. శుక్రవారం రూ.10 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందజేశారు. అడిగి వెంటనే సాయం అందించిన సీఎం చంద్రబాబునాయుడుకు, నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కుమార్‌కు బాలుడి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ ఒక సంజీవనిగా మారిందని భాష్యం ప్రవీణ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం



నందిగామ (చైతన్యరథం): శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దేవాలయం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ తంగిరాల సందర్శించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా కూటమి ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం అని తెలిపారు.

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్య వైశ్యులు హెూమాలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున వాసవీ మాత చిత్రపటాన్ని, కలశాన్ని ఊరేగింపుగా స్థానిక మురళి మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం కన్యకా పరమేశ్వరి ఆలయంలో హెూమాలు, పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన నాదెండ్ల

తెనాలి (చైతన్యరథం): తెనాలి బోసు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం ఆత్మార్పణ దినోత్సవం వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. 108 మంది కన్యకలు శిరస్సుపై కలశాలతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక రథంపై ఊరేగించారు.



## ఏడు లక్షల మంది విద్యార్థులను విద్యకు దూరం చేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి

### ●ఎన్టీఆర్ జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్



విజయవాడ (చైతన్యరథం): గతంలో విద్యార్థుల తరపున పూర్తిగా ఫీజులు కళాశాల యాజమాన్యాలకే ప్రభుత్వం నేరుగా అందజేసేంది. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన జగన్... విద్యార్థుల జీవితాలను జగనన్న విద్యాదీవెన పేరుతో అంధకారం మార్చాడని ఎన్టీఆర్ జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి చరణ్‌సాయియాదవ్ వ్యాఖ్యానించారు. విద్యాదీవెన అంటూ విద్యార్థుల్ని, వారి తల్లితండ్రుల్ని మోసం చేసిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. గత టీడీపీ పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్‌మెంట్ చేస్తే జగన్‌రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికి అది కూడా విడతల వారీగా ఇచ్చి, దాదాపు 7 లక్షల మంది పేద విద్యార్థులను విద్యకు దూరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన వైసీపీ నాయకులు తలపెట్టిన ఫీజుపోరు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ, ఫీజు పోరు పోస్టర్ రిలీజ్ సందర్భంగా వైసీపీ మాజీ మంత్రులు విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయియాదవ్ మాట్లాడుతూ... వైసీపీ నాయకులందరూ "ఫీజుపోరు"లో జగన్ ఐదేళ్లలో పెట్టిన బకాయిల కుప్ప గురించి వివరించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా కాలేజీలకే నేరుగా ఫీజులు చెల్లించే విధానాన్ని మార్చేసి తల్లుల ఖాతాలకే అంటూ తన రాజకీయ అవసరాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పేద విద్యార్థులకు చదువు, ఉద్యోగాలు రాజశేఖర్‌రెడ్డి పెట్టిన భిక్ష అంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను భిక్షగాళ్లతో పోలుస్తూ మాట్లాడిన వైసిపి నాయకులు ముందుగా క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ప్రజలను, విద్యార్థులను గౌరవించటం తెలియని వైసీపీ నేతలకు అసలు నాయకులుగా కొనసాగే అర్హత లేదన్నారు. ఇవ్వని ఫీజులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ – రూ.2,832 కోట్లు ఇచ్చినట్లు పెద్ద పెద్ద పేపర్ ప్రకటనలు ఇచ్చుకుని బాకా కొట్టుకుంది ఎవరూ? అంటూ ప్రశ్నించారు. వసతి దీవెన బకాయిలు – రూ.989 కోట్లు, పీజీ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ – రూ.450 కోట్లు బకాయిల కుప్పపెట్టి ఆ సొమ్ముంతా దోచుకున్న నాయకులు విద్యార్థుల జీవితాలతో ఆడుకోవటానికి ఫీజు పోరు అంటూ మరో కొత్త డ్రామాకి తెరదీశారన్నారు. వైసిపి నాయకులు ఉనికి కోసం చేసే దొంగ పోరులను ప్రజలు, విద్యార్థులు నమ్మటానికి సిద్ధంగా లేరని తెలిపారు. ఇటీవల వైసిపి చేసిన రైతు పోరు అట్టర్ ఫ్లాప్ అయినా వై.ఎస్.జగన్‌కి ఇంకా బుద్ధి రాలేదన్నారు. ఫీజు పోరు కూడా అంతకుమించి అట్టర్ ఫ్లాప్ కానుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు వడ్లమూడి వంశీ, సాయిరాము, రవి, బాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరుకు పూర్వవైభవం.. పెద్దఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం

**- హాజరుకానున్న మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి, సత్యకుమార్‌యాదవ్, సవిత**

నెల్లూరు, (చైతన్యరథం) : గత పదేళ్లుగా ఆత్మకూరు నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు మళ్లీ ప్రారంభిస్తున్నామని, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఈ నెల 9వ తేదీన ఆత్మకూరులో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ కార్తీక్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత పదేళ్లుగా ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎక్కడ మొదలుపెట్టామో అక్కడే పనులన్నీ ఆగిపోయాయన్నారు. ఆ పనులన్నింటిని తిరిగి ప్రారంభించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9న నలుగురు మంత్రులతో ఆత్మకూరులో పెద్దఎత్తున అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయించనున్నట్లు చెప్పారు. మంత్రులు పొంగూరు నారాయణ, సత్య కుమార్ యాదవ్, సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాపంగా టిడ్కో గృహాల



సముదాయాల్లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రామాలయాల నిర్మాణానికి సీఎం అనుమతులు ఇచ్చారన్నారు. తొలుత ఆత్మకూరు టిడ్కో కాలనీ నుంచి ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరుకు మంజూరైన బీసీ బాలికల గురుకుల పాఠశాలను తాత్కాలికకంగా పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభించనున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకు అవసరమైన ఫర్నీచర్, ఎలక్ట్రికల్ సామగ్రి, ఇతర సదుపాయాలను కలెక్టర్ నిధులు, దాతల సహకారంతో సమకూర్చినట్లు చెప్పారు. రూ. 9.6 కోట్లతో ఆత్మకూరు పట్టణానికి తాగునీటి సరఫరా కోసం అమృత్-2 పథకానికి పనులు మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఆధునీకరించిన ఆత్మకూరు ఆర్.అండ్.బి అతిథి గృహం ప్రారంభిస్తామన్నారు. ఆత్మకూరు ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుంచి బైపాస్ రోడ్డు విస్తరణ, బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరు మండల కాంప్లెక్స్ వద్ద జడ్పీ నిధులు రూ.1.70కోట్లతో పంచాయతీరాజ్ అతిథి గృహం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్‌లో గౌరవ పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 107మంది వికలాంగులకు మోటరైజ్డ్ ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.రూ.30లక్షలతో ఆత్మకూరు మున్సిపాలిటీకి లిఫ్ట్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. రూ.2 కోట్లతో ఆత్మకూరు రిజర్వాయర్ బ్యూటిఫికేషన్ పనులు, నుడా నిధులు రూ.కోటితో రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరు జిల్లా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభానికి చర్యలు చేపట్టామని, వంద పడకల స్థాయిని కూడా పెంచేందుకు ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి ఆనం తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి టీడీపీ కార్యాలయం

**- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వెల్లడి**
**- పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**
**- ప్రజల నుంచి అర్జీలను స్వీకరణ**



చంద్రగిరి, (చైతన్యరథం) : చంద్రగిరి మండలం పరిధిలోని తొండవాడ పియంఎవై, ఎన్టీఆర్ నగర్‌లో వ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికారు. కూటమి నాయకులు, కార్యకర్తలు నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే గారు ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తొండవాడ పి.యం.ఎ.వై,ఎన్టీఆర్ నగర్ లోనీ ప్రజా సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా త్వరితగతిన తీర్చడానికి ఈ కార్యాలయం లోని సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీలకు అతీతంగా ప్రజలు వచ్చి అర్జీ రూపంలో తమ సమస్యను పార్టీ కార్యాలయంలో ఇస్తే ఆ సమస్యను సిబ్బంది నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అర్జీలను సంబంధించిన శాఖ అధికారులకు పంపించి సమస్యను పరిష్కారమయ్యే విధంగా చర్యలు



తీసుకుంటానని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృ వాత్సల్య ప్రదాతలు మీరు.. సత్సంకల్పంతో సేవలందించండి

**- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి, (చైతన్యరథం) : వైద్యులు, ఆశా వర్కర్లు మాతృ వాత్సల్య ప్రదాతలని, బాధ్యతగా పని చేసి మంచి గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో 6 మండలాల పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఆశ కార్యకర్తలతో సమావేశమయ్యారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రి వైద్యులు లేక సౌకర్యాలు



లేక కునారిల్లుతున్న దశ నుంచి దాతల సహకారంతో కార్పొరేట్ తరహా హాస్పిటల్‌గా రూపుదిద్దామన్నారు. రాష్ట్రంలోనే మొదటగా కంగారూ మదర్ కేర్(కేఎంసీ) విధానాన్ని కనిగిరి ప్రభుత్వాసుపత్రిలోనే ఏర్పాటు చేసిన ఘనత తమదేనన్నారు. వైద్యులు, మత్తు డాక్టర్‌ను హాస్పిటల్‌కు తీసుకువచ్చేందుకు 4 నెలల సమయం పట్టిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ వైద్యం ఉచితంగా పొందవచ్చన్నారు. ఈ కష్టానికి మీ సహకారం తోడైతే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతి తల్లికి గర్భిణిగా ఉన్న కాలం ఎంతో విలువైనదన్నారు. ఆశ కార్యకర్తలు గ్రామాల్లో కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యం అందుతున్న తీరు కంగారు మదర్ కేర్ గురుంచి అవగాహన కలిగించాలన్నారు. కాన్పు కోసం పుట్టింటికి వచ్చిన వారిని అలాంటి వారిని కూడా గుర్తించి కంగారు మదర్ కేర్ గురుంచి తెలియజేసి కాన్పు ప్రభుత్వాసుపత్రిలో జరిగేలా చూడాలని పిలుపునచ్చారు. పుట్టిన రోజుకు వెచ్చించే ఖర్చుతో పాటు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 8న తన జన్మదినం సందర్భంగా 8 నుంచి జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కొత్త పథకం తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో కాన్పు జరిగేలా కృషి చేసిన ప్రతి ఆశ కార్యకర్తకు వెయ్యి రూపాయలు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. ఎమ్మెల్యేగా ఇలాంటి సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వాస్పత్రి కోసం శ్రద్ధ వహించడం పట్ల వైద్యాధికారులు, ఆశ కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రభుత్వాసుపత్రికి ప్రదర్శనగా వెళ్లి అక్కడ అందుతున్న వైద్య సేవలు, కంగారు మదర్ కేర్ విధానం స్వయంగా పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఆశ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో, సృజన, వైద్యాధికారులు, ప్రియర్ష నంద, స్వప్న, మంజుల, హైమవతి, ఫణి, జయకుమార్, సందీప్, ఫిరోజ్, మహేష్, తులసీదాసు, 6 మండలాల ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ

**- ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం**

కుప్పం (చైతన్యరథం) : స్థానిక కొత్తపేటలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారికి, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం పట్టువస్త్రాలను సమర్పించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శుక్రవారం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి అభిషేకం అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అంతకు ముందు, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం, అడ్వైజర్ నరేష్, స్థానిక టీడీపీ నాయకులు గోపినాథ్, డా.వి.వెంకటేష్, సత్యేంద్ర శేఖర్, రాజ్ కుమార్ తదితరులు కొత్తపేట వినాయకస్వామి ఆలయం నుండి ఊరేగింపుగా కన్యకాపరమేశ్వరి ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడానికి జగజ్జనని కన్యకాపరమేశ్వరీ అవతారం దాల్చారని అన్నారు. తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన ఆమె ఆత్మార్పణ చేస్తూ, అగ్నిప్రవేశం చేశారని తెలిపారు. ఆర్యవైశ్యుల



ఇలవేల్పు అయిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ప్రకటించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృధికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.



## వారంతా పట్టుదలకు మారుపేరు

**- విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల శిబిరం ప్రారంభం**
**- దర్శి నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి డాక్టర్ లక్ష్మి**

దర్శి, చైతన్యరథం) : విభిన్న ప్రతిభావంతులు తాము ఎంచుకున్న వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచారని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాల ఎంపిక ప్రక్రియ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి ఐన్‌స్టీన్, న్యూటన్, లూయిస్ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హాకింగ్ నుంచి నిక్ ఉయిచిచ్, ఇరా సింఘాల్ వరకూ ఇలా విభిన్న ప్రతిభావంతులైన వారంతా విజేతలుగా నిలిచారు. ఎవరి జీవితాన్ని తీసుకున్నా స్ఫూర్తి ఎగసిపడుతుంది. వారంతా పట్టుదలకు మారుపేరు. కఠోర శ్రమకు, ఆదర్శ జీవితాలకూ వన్నెలద్దిన వారు. సభ్య సమాజం నుంచి ఎన్ని ఈసడింపులు ఎదురైనా ఆత్మవిశ్వాసమే ఊపిరిగా అనితర సాధ్యమైన మార్గంలో పయనిస్తూ నూతన శకానికి నాంది పలికిన వారు. వికలాంగులే అయినప్పటికీ వారు కొత్త ఊపిరిలూదారు. అసలు వైకల్యం అంటేనే పెద్ద సవాలు. దాన్ని ఎదిరించి మొక్కవోని దీక్షతో నేడు ముందుకు సాగుతున్నారు. జనవరి 27 నుండి 31 వరకు అలింకో సంస్థ, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం... అందులో భాగంగా దర్శిలో ఈరోజు కార్యక్రమం ఏర్పాటు చేశామని గొట్టిపాటి అన్నారు. ఇలాంటి శిబిరాలను విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఏడు నెలలు ఆర్థిక సంక్షోభం నుండి సంక్షేమం అభివృద్ధి వైపు పరుగులు పెడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు మెరుగైన పౌర సేవల కోసం విప్లవాత్మకమైన వాట్సప్ గవర్నెన్స్ సేవలు మొట్టమొదటిసారి ప్రారంభించడం మన యువ నేత మనందరి స్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మాత్యులు లోకేష్ కృషి అని చెప్పక తప్పదు అభివృద్ధిలో ఇది ఒక మైలురాయిగా గొట్టిపాటి అభివర్ణించారు. ఇకపై కార్యాలయాలుచుట్టూ తిరగకుండా ఒక వాట్సాప్ మెసేజ్‌తో బస్ టికెట్ల నుండి దేవాలయాల దర్శనాల వరకు అనేక రెవిన్యూ సర్టిఫికెట్లను పొందే అద్భుతమైన వాట్సప్ గవర్నమెంట్ తీసుకురావడం మన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఆమె అన్నారు.

### గ్రంధాలయం ఏర్పాటుకు హామీ..

కోరిన విధంగా త్వరలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి తోటి వ్యక్తిగా ఎల్లప్పుడూ మీ వెంట ఉండి కృషి చేస్తానని మన కూటమి ప్రభుత్వం మనందరి అభివృద్ధి కోసం పాటుపడుతుందని ఆయన వివరించారు ప్రజల హృదయాల్లో గెలిచిన డాక్టర్ లక్ష్మి దర్శి అభివృద్ధికి పడుతున్న తపన అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, దర్శి నియోజకవర్గం లోని ఐదు మండలాల నుండి విభిన్న ప్రతిభావంతుల, టి.జి. మరియు వయో వృద్ధులు అధిక సంఖ్యలో హాజరై, వారి అర్హతకు తగిన పరికరాలను నమోదు చేపించుకున్నారు.

# సంక్షేమ హాస్టళ్లకు మహర్దశ

## రూ. 143 కోట్ల నిధుల మంజూరు: మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి

- భవనాలకు కొత్త హంగులు
- విద్యార్థులకు అదనపు సౌకర్యాలు
- మెరుగైన బోధన, ఆరోగ్యంపై శ్రద్ధ





ఒంగోలు, (చైతన్యరథం) : సంక్షేమ హాస్టళ్ళ అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి చెప్పారు. కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి శుక్రవారం ఒంగోలులో అంబేద్కర్ భవన్ సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టలు (ఆనంద నిలయం)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ హాస్టల్లో జరుగుతున్న మరమ్మతు పనులను వారు పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. అందుకే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతులకు ఈ ఏడాది రూ.143 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఈ హాస్టళ్లలో రూ.9.30 లక్షలకు పైగా విలువైన మరమ్మతు పనులు చేస్తున్నామని, మరో 30 లక్షలతో హాస్టల్ పైన రెండు గదులను కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రత్యేక అవసరాలను మంత్రి తెలుసుకున్నారు. ఆ మేరకు కూడా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా ఇస్తామని చెప్పారు. విద్యార్థుల ఆసక్తి మేరకు మెనూలో మార్పులు చేసి, వారికి భోజనం పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో పోషకాహార విలువలు తగ్గకుండా చూసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇక్కడ 21 మంది ఉన్నారని అధికారులు తెలుపగా, అందరూ కూడా మంచిగా చదువుకొని మొదటి ప్రయత్నంలోనే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మంత్రి చెప్పారు. ఈ విధమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా విద్యార్థులకు నైట్ డ్రెస్సులు, టవల్స్ ఇస్తామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను సమర్ధంగా వినియోగించుకోవటం పై దృష్టి సారించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో శుక్రవారం నాయుడుపాలెంలోని తన నివాసంలో మంత్రి చర్చించారు. సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతి , ఆ ప్రాజెక్టును పూర్తి చేయటానికి అవసరమైన బడ్జెట్ పై అధికారులతో మాట్లాడారు. ముసి, పాలేరు నదిలో నీళ్లు వృధాగా సముద్రంపాలు కాకుండా అవసరమైన చోట చెక్ డ్యాములు నిర్మించే విషయాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు ఆయన చెప్పారు. అదేవిధంగా ఒంగోలు బ్రాంచ్ కెనాల్ 14వ మైలు వద్ద ఎస్కేప్ షట్టర్ మరమ్మతు పనుల పైనా మంత్రి ఆరాతీశారు. తక్షణమే చేపట్టాల్సిన పనులు, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ అంచనాలపై అధికారులతో మంత్రి చర్చించారు. ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి , ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### వల్లూరమ్మ గుడికి రూ.1.50 కోట్ల ప్రభుత్వ నిధులు

ఒంగోలు శివారులోని వల్లూరమ్మ గుడి అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని మంత్రి తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు నిధులు మంజూరు చేసిన సీఎం, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ హాస్టల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సగం పూర్తయ్యాయని, మిగిలినవి త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు అవసరమైన ఆల్ ఇన్ వన్ గైడులు నాలుగు రోజుల్లోనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్ , దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన, ఏ.పి.ఈ.డబ్ల్యూ.ఎస్.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, ఇతర అధికారులు ఉన్నారు.

# తబ్లిగ్ జమాత్ ఇస్తిమాకు వీపీఆర్ ఫౌండేషన్ రూ. 25లక్షల విరాళం

## - ఇస్తిమా ఏర్పాట్లపై ముస్లిం మతపెద్దలతో వేమిరెడ్డి దంపతుల సమీక్ష





కోవూరు, (చైతన్యరథం) : ఇస్తిమా పేరిట జరిగే ఇస్లామిక్ శాంతి సభలు కోవూరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించడం చాలా ఆనందంగా వుందన్నారు. వేమిరెడ్డి దంపతులు రాష్ట వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌తో కలిసి కొడవలూరు మండలం చంద్రశేఖర పురం వద్ద తబ్లిగ్ జమాత్ నిర్వహించే రాష్ట స్థాయి ఇస్తిమా గ్రౌండ్‌ను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి సందర్శించారు. ఫిబ్రవరి 22, 23 తేదీలలో రెండు రోజుల పాటు జరిగే ఇస్తిమా సందర్భంగా ఏర్పాట్ల పై ముస్లిం మత పెద్దలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట నలుమూలల నుంచి దాదాపు రెండు లక్షల మంది హాజరయ్యే ఇస్తిమాకు ప్రభుత్వ పరంగా తాగునీరు, శానిటేషన్, విద్యుత్, రవాణా తదితర సౌకర్యాల కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఇస్తిమా నిర్వహణకు 25లక్షల ఆర్ధిక సహాయం ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇస్తిమా విజయవంతం చేసేందుకు పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలని వేమిరెడ్డి దంపతులు కోరారు. ఫిబ్రవరి 22, 23 తేదీలలో రెండు రోజులపాటు ఇస్తిమా నిర్వహణకు సంబంధించి ఏ అవసరమొచ్చినా తనను సంప్రదించాలన్నారు. అనంతరం రాష్ట వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతుల సహాయ సహకారాలు ముస్లిం పెద్దల పక్షాన ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయురారోగ్యాలతో వుండాలని ముస్లిం మతపెద్దలు వేమిరెడ్డి దంపతులకు ఆశీర్వచనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి జాకీర్ షరీఫ్, మైనారిటీ నాయకులు నన్నే సాహెబ్‌లతో పాటు పలువురు కొడవలూరు మండల టీడీపీ నాయకులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

# జడ్జి రామకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



కందుకూరు, (చైతన్యరథం) : తాడికొండ మాజీ శాసనసభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిపై సస్పెండ్ అయిన జడ్జి రామకృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కందుకూరు పట్టణం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఉండవల్లి శ్రీదేవిని అవమానించిన, అవహేళనగా మాట్లాడిన, మానసిక మనోవేదనకు గురిచేసిన జడ్జి రామకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరారు. స్పందించిన పట్టణ ఎస్సై సాంబశివరావు మాట్లాడుతూ విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. ఎస్ఐని కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు బద్దిపూడి సంజీవరావు , కార్యనిర్వాహక కార్యదర్శి గౌడపేరు ప్రసాదరావు , కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్యక్షులు జడ రవీంద్రబాబు, వలేటివారిపాలెం మండలం తెలుగుయువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , ఎమ్మార్పీఎస్ నాయకులు సూరపోగు శ్యాం మాదిగ , అత్యాల శరత్ మాదిగ , ఉచ్చులూరి నిరంజన్ మాదిగ , చదలవాడ కిట్టు మాదిగ , బుడంగుంట్ల మనోహర్ మాదిగ తదితరులు ఉన్నారు.

# అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, (చైతన్యరథం) : పట్టణంలోని అమ్మవారి శాల ఆలయంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అధికారికంగా ప్రకటించటంతో నియోజకవర్గ ఆర్యవైశ్య సోదరులు ఎన్డీయే ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియచేస్తూ అమ్మవారి ఆలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు వారికీ మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో ఆత్మీయత.. ఆప్యాయత..



నెల్లూరు, (చైతన్యరథం) : నెల్లూరు రూరల్ పరిధిలోని ములుమూడి గ్రామంలో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం 20వ రోజు ఘనంగా జరిగింది. ములుమూడి గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రజలు ఆదరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రతి ఇంటికీ వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని మరోసారి స్పష్టం చేశారు.

# రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన జగన్ రెడ్డి

◆ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ ధ్వజం

◆రోడ్ల నిర్మాణానికి భూమిపూజ, నూతన రోడ్లు ప్రారంభం

◆ఎంపీ అంబికాతో కలిసి మౌనగిరి క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సునీత

రాప్తాడు (చైతన్యరథం): జగన్ రెడ్డి పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిన్నింటినీ తీరుస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పలుచోట్ల రోడ్ల నిర్మాణాలకు భూమిపూజలు, నిర్మాణం పూర్తైన రోడ్లను వారు ప్రారంభించారు. ముందుగా శుక్రవారం ఉదయం రాప్తాడు మండలం హంపాపురం సమీపంలోని మౌనగిరి ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ అంబిక, ఎమ్మెల్యే సునీత భూమి పూజ చేశారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేటాయించిన రూ.20 లక్షల నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ అంబికా దంపతులు కూడా పాల్గొన్నారు. ఒక పండుగ వాతావరణలో ఈ భూమి పూజ జరిగింది. అనంతరం ఎంపీ అంబికా దంపతులతో పాటు ఎమ్మెల్యే



సునీత మౌనగిరి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం రామగిరి మండలం ఎగువపల్లి నుంచి కొత్తగాదిగకుంట వరకు వయా పి.ఆర్.కొట్టాల గ్రామం మీదుగా రూ.3కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించే 5 కిలోమీటర్లు తారురోడ్డుకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ భూమిపూజ చేశారు. స్వయంగా హిటాచి నడిపి శ్రీరామ్ పనులు ప్రారంభించారు. అనంతరం పి.ఆర్.కొట్టాల గ్రామంలో రూ.29.50 లక్షలు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ పనులకు ఇంకనూ అవసరమైన రూ.40లక్షల నిధులను సమకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని చేయకుండా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని వైసీపీ తీరుపై మండిపడ్డారు. 10లక్షల కోట్లు అప్పులు చేసి జగన్ దిగిపోతే.. ప్రతి ఏటా దీనికి 71వేల కోట్లు అసలు, వడ్డీ ఈ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందన్నారు. పైగా వివిధ శాఖల్లో చెల్లించాల్సిన బకాయిలే 1లక్షా 40వేల కోట్లు ఉన్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో బకాయిలు పెట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారన్నారు. జగన్ విలాసాలు, జల్సాలకు దుబారా చేసిన ప్రభుత్వ సొమ్ము 20వేల కోట్లు వరకు ఉందన్నారు. ఇలా మొత్తం రాష్ట్రాన్ని దివాళా తీయించిన పరిస్థితి ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని నెట్టుకొస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఓవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే.. అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్లు నిర్మిస్తుంటే వైసీపీ నాయకులు, వారి కరపత్రికలో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎగువపల్లి నుంచి కొత్తగాదిగకుంట రోడ్డు 3కోట్లతో నిర్మిస్తామని చెబితే.. ప్యాచ్ వర్క్ చేయలేదంటూ పొంతనలేని ఆరోపణలు చేశారన్నారు. ఇప్పుడు రోడ్డు పనులు ప్రారంభించామని.. దీనికి ఏం సమాధానం చెబుతారన్నారు. గత ఐదేళ్లలో రోడ్లన్నీ సర్వనాశనం చేశారన్నారు. మంజూరైన రోడ్లను కూడా తమ కమీషన్ల కోసం చేయనివ్వకుండా తోపుదుర్తి సోదరులు అడ్డుకున్నారన్నారు. ఎన్ని ఇబ్బందికర పరిస్థితులున్నా.. నియోజకవర్గంలో రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ స్పష్టం చేశారు.



## థ్యాంక్యూ సీఎం సార్..

◆పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

◆కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై హర్షం

పాణ్యం (చైతన్యరథం): కర్నూలు జిల్లాకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం పట్ల పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సీఎం ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసి కేక్ కట్ చేశారు. అనంతరం అమ్మ హాస్పిటల్ సర్కిల్ లో టీడీపీ శ్రేణులతో కలిసి స్వీట్లు పంచుతూ థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, రాష్ట లీగల్ సెల్ కార్యదర్శి అడ్వకేట్ నాగముని, ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్, బీసీ సెల్ రాష్ట కార్యదర్శి మహేష్ గౌడ్, అర్బన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవీమాతకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

కమలాపురం (చైతన్యరథం): శ్రీ వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కమలాపురం నగర పంచాయతీలో అమ్మవారిశాలను శుక్రవారం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి దర్శించుకొన్నారు. అనంతరం అమ్మవారికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకి ఆర్యవైశ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకుంటున్న ఆర్యవైశ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వాసవీమాత ఆత్మార్పణ పండుగను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పిల్లలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందాలి

◆ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

◆అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

రాప్తాడు (చైతన్యరథం): పిల్లలు, గర్భిణీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాప్తాడు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నేపథ్యంలో ఆమె రాప్తాడులోని అంగన్వాడీ కేంద్రానికి వెళ్లారు. అక్కడ పిల్లలు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది హాజరయ్యారన్నది ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలో గర్భిణీలు, బాలింతలు ఎంత మంది ఉన్నారు.. వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాలు, గుడ్లు, పౌష్టికాహారం నాణ్యతను



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందాల్సినవి క్రమం తప్పకుండా అందించాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. బాలింతలు, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## వాసవీమాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

◆టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రార్థన

◆ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం



ధర్మవరం (చైతన్యరథం): ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీమాత ఆశీస్సులు ధర్మవరం నియోజకవర్గ ప్రజలపై ఎప్పటికీ ఉండాలని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆకాంక్షించారు. ధర్మవరం పట్టణంలోని తేరుబజార్‌లో ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం జరిగిన ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీరామ్‌కు అర్చకులు, నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో శ్రీరామ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో ఆర్యవైశ్యులతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. వారు మొదటి నుంచి తనకు సన్నిహితంగా ఉన్నారన్నారు. ఆదిశక్తి అవతారం అయిన వాసవీమాత ఆత్మార్పణం మనకు ఎన్నో నేర్పిందన్నారు. సమాజంలో స్త్రీల పట్ల గౌరవాన్ని కల్గి ఉండాలని.. ధర్మాన్ని కాపాడాలని.. ఆ రోజుల్లోనే సందేశం ఇచ్చారన్నారు. ఆర్యవైశ్యులకు ఇది ఎంతో ముఖ్యమైన రోజని.. అందుకే అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం తొలిసారి అధికారికంగా నిర్వహించిందన్నారు. ఆర్యవైశ్యులు సమాజంలో కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉన్నవారని.. తాము సంపాదించిన సంపాదనలో సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేసే గుణం వారిలో ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులు ధనాన్ని ధర్మ కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని కొనియాడారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ వారి తోడ్పాటుకు ఈ ప్రభుత్వం సహకరిస్తుందని శ్రీరామ్ అన్నారు.

## జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం

◆టీడీపీ నేత మంచూరు విమర్శ

బద్వేల్ (చైతన్యరథం): జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణరెడ్డి విమర్శించారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం లోటు బడ్జెట్‌తో అనేక సవాళ్లను ఎదుర్కొని రాజధాని లేని ఏపీకి అమరావతి రాజధానిగా, ప్రతి సోమవారం పోలవరం నిర్మాణానికి కేటాయించి అత్యంత వేగవంతమైన సుస్థిర పాలన అందించారన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయేలా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. పెన్షన్ పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు వరుసగా అమలు చేసుకుంటూ వస్తున్నారని అన్నారు. 10 లక్షల కోట్లు అప్పు, ఏడాదికి రూ. 71 వేల కోట్లు అసలు వడ్డీ చెల్లించాల్సి రావడంతో చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందని ఆయన పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక సమస్యలు ఎదురైనా సంక్షేమం పక్కాగా అమలు చేసే సమర్థత చంద్రబాబుకు ఉందని మంచూరు సూర్యనారాయణరెడ్డి తెలిపారు.



# ఆళ్లగడ్డలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా వసతులు

- శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రకటన
- ఎమ్మెల్యే అఖిలప్రియతో కలిసి ఇండోర్ స్టేడియం, క్రీడా వికాస కేంద్రాల సందర్శన
- నిలిచిన నిర్మాణాలను పునఃప్రారంభిస్తామని వెల్లడి
- మరమ్మతులకు అంచనాలను రూపొందించాలని అధికారులకు ఆదేశాలు



ఆళ్లగడ్డ (చైతన్యరథం): నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడావసతులు ఏర్పాటు చేసేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి చర్యలు చేపడతామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఆళ్లగడ్డలోని క్రీడా వికాస కేంద్రం (కేవీకే), భూమా నాగిరెడ్డి ఇండోర్ స్టేడియం, వైఎస్సార్ ఇండోర్ స్టేడియాలను ఎమ్మెల్యే అఖిలప్రియతో కలిసి శుక్రవారం రవినాయుడు సందర్శించి, వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణాలను పరిశీలించారు. నాగిరెడ్డి ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించిన అనంతరం మరమ్మతులు చేపట్టేందుకు జిల్లా క్రీడాసంస్థ (డీఎస్ఏ) అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులతో కలిసి అంచనాలను రూపొందించి ప్రతిపాదించాలన్నారు. అలాగే 2018లో రూ.2కోట్ల వ్యయంతో ప్రారంభించి నిలిచిపోయిన క్రీడావికాస కేంద్రం ప్రాంగణాన్ని పరిశీలించి దాని పునర్నిర్మాణ పనులకు అంచనాలను రూపొందించాలని, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే నిర్మాణపనులను ప్రారంభించేందకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో క్రీడలను అభివృద్ధి చేయాలని, నియోజకవర్గంలో క్రీడావసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని శాప్ చైర్మన్‌ను కోరారు. నియోజకవర్గంలోని క్రీడాకారులు ఉన్నతంగా రాణిస్తున్నప్పటికీ వారికి కావాల్సిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో లేవన్నారు. దీని కోసం నియోజకవర్గంలో పర్యటించాలని శాప్ ఛైర్మన్‌ను ఆహ్వానించామన్నారు. నియోజకవర్గంలో అర్ధాంతరంగా నిలిచిన క్రీడాభివృద్ధి పనులను పునఃప్రారంభించాలన్నారు. ముఖ్యంగా శాప్ ఛైర్మన్ ఆలోచన విధానం అభినందనీయమని, ఉత్తమంగా రాణిస్తున్న పేద క్రీడాకారులను పార్టీ నాయకులు దత్తత తీసుకుని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని విజ్ఞప్తి చేశారు.

**ఆళ్లగడ్డలో క్రీడల అభివృద్ధికి కార్యాచరణ..**

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో క్రీడావసతులు మెరుగుపర్చేందుకు శాప్ తరుపున కార్యాచరణ రూపొందిస్తున్నామని, రాయలసీమ నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయడమే ప్రభుత్వ లక్ష్యమని శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆళ్లగడ్డ, చాగలమర్రి మండలాల నుంచి క్రీడాకారులు అత్యుత్తమంగా రాణిస్తున్నారని తెలిపారు. తైక్వాండోలో ఆళ్లగడ్డ క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో రాణించడం అభినందనీయమన్నారు. ఏపీలో తైక్వాండో అసోసియేషన్ ఏర్పాటు చేయాలని తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను కోరామన్నారు. ఎమ్మెల్యే అఖిలప్రియ కృషితో ఆళ్లగడ్డలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. 2018లోనే రూ.2 కోట్లతో కేవీకే నిర్మాణానికి ప్రభుత్వం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిందన్నారు. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పనులు నిలిచిపోయాయయన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడారంగం నిర్వీర్యమైందన్నారు.

క్రీడలు, క్రీడాకారుల విషయంలో రాజకీయ, వ్యక్తిగత విభేదాలు సరికాదని, ఆళ్లగడ్డలో క్రీడాభివృద్ధికి శాప్ కృషి చేస్తుందన్నారు. క్రీడాకారుల భవిష్యత్తే సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను ఆమె కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను నియోజకవర్గంలోని పలువురు క్రీడాకారులు మర్యాదపూర్వకంగా కలిసి తాము సాధించిన విజయాలను వారికి వివరించారు. వారిరువురూ క్రీడాకారులను అభినందించి ప్రోత్సహించారు.

---

విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై

# మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

- విద్యార్థులను దగా చేసిన జగన్‌రెడ్డి
- టిఎన్ఎస్ఎఫ్ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు కురుబ జగదీష్ విమర్శ



అనంతపురం (చైతన్యరథం): విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని టిఎన్ఎస్ఎఫ్ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు కురుబ జగదీష్ అన్నారు. అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ వద్ద శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నాడు విద్యార్థులను దగా చేసి నేడు కపటనాటకలాడుతూ ఫిబ్రవరి 5న ఫీజు పోరు కార్యక్రమం వైసీపీ చేపట్టడం పట్ల ఆయన మండిపడ్డారు. పేద విద్యార్థుల చదువు, ఉద్యోగాలు రాజశేఖర్‌రెడ్డి పెట్టిన భిక్ష అని వాగుతున్న జోగి మాటలకు అర్థం ప్రజలు బిక్షగాళ్లనేనా? అని నిలదీశారు.

గతంలో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్‌నే తామేదో కొత్తగా ఈ పథకాన్ని సృష్టించినట్లు సిగ్గు లేకుండా జగన్ రెడ్డి ప్రచారం చేసుకున్నారని ధ్వజమెత్తారు. గతంలో విద్యార్థుల తరఫున పూర్తి ఫీజులు నేరుగా కళాశాల యాజమాన్యాలకే ప్రభుత్వం అందజేసిందని, కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రచారార్భాటంతో విద్యా దీవెన, విద్యార్థులని వారి తల్లిదండ్రులను మోసం చేసింది వాస్తవం కాదా అని నిలదీశారు. జగన్‌రెడ్డి దిగిపోయే ముందు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకుండా డ్రామాలాడి బకాయిల కుప్ప పెట్టి పోయాడన్నారు.

2014 -19 టీడీపీ పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికి అది కూడా విడతల వారీగా ఇచ్చి దాదాపు ఏడు లక్షల మంది పేద విద్యార్థులను మోసగించి ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతారా అని నిలదీశారు. విద్యాదీవెన అని గొప్పలు చెప్పి తల్లిదండ్రులతో అప్పులు చేయించి విద్యార్థులను ముప్పతిప్పలు పెట్టివారిని మానసిక క్షోభ పెట్టింది జగన్ రెడ్డి అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిల వల్ల కోర్సులు పూర్తి చేసిన ఉన్నత విద్య చదివే అవకాశం లేక పలువురు ఉద్యోగ అవకాశాలు కోల్పోయి మరికొందరు విద్యార్థులు సతమతమయ్యారని అన్నారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ధర్నా చేస్తున్నారని ప్రశ్నించారు. మీ కపటనాటకాలను ఎవరూ నమ్మె స్థితిలో లేరన్నారు. మీ అరాచక పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాకపోవడంతో 2022లో శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన యువతి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ముందే కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది వాస్తవం కాదా? అని నిలదీశారు.

చిత్తూరు జిల్లాలోని ఓ ప్రముఖ కాలేజీలో గత ప్రభుత్వంలో విద్యార్థులు ఫీజుల కోసం లీగల్ నోటీసులు అందుకునేలా చేసిన వైసీపీనే ఇప్పుడు ధర్నాలు చేయడానికి సిగ్గు లేదా? అని మండిపడ్డారు. ఇలా అనేకమంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని ధ్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వం రాగానే రూ.78 కోట్ల ఫీజుల బకాయిలు విడుదల చేసిందన్నారు. వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్ల వారికి అందేలా చర్యలు తీసుకున్నది మా కూటమి ప్రభుత్వమేనని అన్నారు. విద్యార్థులను ఫీజు కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని కాలేజీలకు ఆదేశాలు ఇచ్చింది కూటమి ప్రభుత్వమన్నారు.

మీ కపట నాటకాలు ప్రజలు, విద్యార్థులు గ్రహిస్తున్నారని, వైసీపీ సైకోల్లారా తస్మాత్ జాగ్రత్త అని తీవ్ర స్థాయిలో కురుబ జగదీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నగరిగిరి కిరణ్, ఉపాధ్యక్షుడు కప్పల నరేష్, జిల్లా కార్యదర్శి కోగర నరసింహ, ఎస్కేయు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తిరుపాల్, పవన్, నవీన్, చంద్ర, లోకేష్, రాజు, మను, సురేంద్ర, నవీన్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

---



# డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో ఏపీ అగ్రగామి

- ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ
- మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి స్పష్టీకరణ

మంత్రాలయం (చైతన్యరథం): డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా మార్చే దిశగా ఐటీ, విద్యశాఖ మంత్రి నారా లోకేష్ అడుగులు వేస్తున్నారని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, 1995లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు 'ఈ గవర్నెన్స్', 2025లో 'వాట్సప్ గవర్నెన్స్' ఒక చరిత్రత్మాకమని ప్రశంసించారు. మొదటి దశలో 161 సేవలు ఈ నెంబర్ ద్వారా 9552300009 వాట్సాప్‌లో అందుబాటులో ఉంటాయని వివరించారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి చెప్పవచ్చని అన్నారు.

గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసీపీ నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్.రాఘవేంద్రరెడ్డి కోరారు.

# భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా నిలుపుతాం

- పోలవరం సత్వర నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
- అందరికీ దేశాభివృద్ధి ఫలాలు
- 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు
- ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం
- వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం



న్యూఢిల్లీ: ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. శుక్రవారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇంటి రుణాల సబ్సిడీ ఇస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది.

చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు దగ్గర్లోనే ఉంది. భారత మహిళలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తున్నారు. విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మారుస్తాం. ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం. స్పోర్ట్స్ నుంచి స్పేస్ వరకూ భారత్ దూసుకుపోతోంది. ఎంఎస్‌ఎమ్ఈల కోసం క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చాం. ఇ-గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పౌర విమానయాన రంగం అభివృద్ధి చెందుతోంది.

పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడానికి కృషి చేస్తున్నాం. పోలవరం నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సైబర్ సెక్యూరిటీలో సమర్థత పెంచుతున్నాం. దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు పని చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పుగా మారాయి. దళితులు, వెనకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాం. ఆదివాసీ ప్రాంతాల్లో 30 వైద్య కళాశాలలు ప్రారంభించాం. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి తెచ్చాం. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పెరుగుతున్న క్యాన్సర్ కేసుల దృష్ట్యా ఔషధాలపై కస్టమ్స్ సుంకం తగ్గించామని" చెప్పారు.



## పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే

- ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో బడ్జెట్ సమర్పణకు ఒక రోజు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను ఆర్థిక మంత్రి శుక్రవారం ఉభయసభల్లో ప్రవేశపెట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు, రాబోయే కేంద్ర బడ్జెట్ అంచనాలను ఆర్థిక సర్వే హైలైట్ చేసింది. 2026 ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి రేటు 6.3 నుంచి 6.8 శాతం వరకూ ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది.

జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో రియల్ టర్మ్స్‌లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 5.4గా నమోదైందని, ఇది ఆర్బీఐ అంచనా వేసిన 7 శాతం కంటే తక్కువని తెలిపింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కూడా జీడీపీ వృద్ధి రేటు ఆర్బీఐ అంచనాలకు అందుకోలేదని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చని తెలిపింది. సీజనల్ కూరగాయల ధరలు తగ్గడం, ఖరీఫ్ పంట రావడం కారణమని తెలిపింది. ఈ ప్రభావంతో 2026 తొలి ప్రథమార్థంలో కూడా ఆహార ధరలు అదుపులో ఉంటాయని అంచనా వేసింది. అయితే వాతావరణ పరిస్థితులు, అంతర్జాతీయ అగ్రికల్చరల్ ధరలు ద్రవ్యోల్బణంపై ప్రభావానికి అవకాశాలుంటాయని తెలిపింది. 2024-25 జాతీయ ఆదాయం డాటా దేశంలోని అన్ని రంగాలు పటిష్టంగానే ఉన్నాయని తెలిపింది. వ్యవసాయ రంగం యథాప్రకారం పటిష్టంగా ఉందని, అన్ని ట్రెండ్ లెవెల్స్‌ను అధిగమించిందని తెలిపింది. పారిశ్రామిక రంగం సైతం కోవిడ్ మహమ్మారికి ముందున్న పరిస్థితిని అధిగమించి పురోగమిస్తోందని తెలిపింది. సేవారంగం పుంజుకుందన్నారు.

భారత విదేశీమారక ద్రవ్య నిల్వలు పటిష్టంగానే ఉన్నాయని తెలిపింది. జనవరి 2024కు నిల్వలు 616,7 బిలియన్ డాలర్లు ఉండగా, 2024 సెప్టెంబర్ నాటికి 704.9 బిలియన్ డాలర్లు ఉన్నాయని తెలిపింది. ఫార్మల్ ఎంప్లాయిమెట్ సెక్టార్‌లో గణనీయమైన ప్రగతి ఉన్నట్టు ఆర్థిక సర్వే తెలిపింది. నెట్ ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) చందాలు రెండింతలు పెరిగాయని తెలిపింది. 2019 ఆర్థిక సంవత్సరంలో ఉన్న 61 లక్షల చందాలు 2024 ఆర్థిక సంవత్సరానికి 131 లక్షలకు చేరినట్టు పేర్కొంది.

## ఇద్దరు టెర్రరిస్టులను మట్టుబెట్టిన సైన్యం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో అక్రమ చొరబాటుకు యత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. గురువారం రాత్రి పూంచ్ సెక్టార్‌లోని సరిహద్దు నియంత్రణ రేఖ వద్ద ఇద్దరు ముష్కరులు దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. గుర్తించిన భద్రతా బలగాలు వారిని అడ్డుకునేందుకు యత్నించగా, ఇరుపక్షాల మధ్య భారీగా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో భారత సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు. ఎల్ఓసీ వద్ద రాత్రంతా కాల్పులు జరిగాయని, ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది.

## వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

- పీఎం నరేంద్ర మోదీ స్పష్టీకరణ



న్యూఢిల్లీ, జనవరి 31: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. పార్లమెంటు సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంటు ఆవరణలో ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలపై లక్ష్మీదేవి కరుణ చూపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చ జరగాలన్నారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చకు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందన్నారు. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు.

శుక్రవారం ప్రారంభమైన తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. తొలి విడతలో మొత్తం 9 రోజులపాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే మలి విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగుతాయి. మలి విడతలో మొత్తం 18 రోజుల పాటు బడ్జెట్ సమావేశాల నిర్వహణ ఉంటుంది. ఇదిలావుండగా శనివారం ఉదయం 11 గంటలకు లోకసభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. సోమవారం ఉభయసభల్లోనూ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈ సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వక్ఫ్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లుతో పాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది.

## త్రివేణీ సంగమంలో 30 కోట్ల మంది పుణ్యస్నానాలు



ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా కొనసాగుతోంది. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ ఈ కుంభమేళాలో 30 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ అధికారులు తాజాగా ప్రకటించారు.

కుంభమేళా ప్రారంభమైన ఈనెల 13వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ 30 కోట్ల మంది త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల వరకూ 43 లక్షల మంది పుణ్యస్నానాలు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా ఏకంగా 10 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు ప్రభుత్వం తెలిపింది.

### ఆహారంలో మట్టి పోసిన పోలీస్ అధికారి

మహా కుంభమేళా సందర్భంగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాల కోసం అక్కడకు వస్తున్న లక్షలాది భక్తుల కోసం కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఆహారాన్ని సరఫరా చేస్తున్నాయి. అయితే ఒక పోలీస్ అధికారి దారుణంగా ప్రవర్తించాడు. ఒకచోట వండుతున్న ఆహారంలో మట్టిపోశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ప్రయాగ్‌రాజ్‌లో ఆహారాన్ని తయారుచేసే 'భండారా' వద్ద ఈ సంఘటన జరిగింది. ఇటుకల పొయ్యిపై పెట్టిన పెద్ద పాత్రల్లో కొందరు వ్యక్తులు ఆహారం వండుతున్నారు. ఇంతలో ఒక పోలీస్ అధికారి అక్కడకు వచ్చాడు. వండుతున్న ఆహార పాత్రలోకి మట్టి వేశాడు. దీంతో ఆహారం తయారు చేస్తున్న పాత్రలో మట్టి పోసిన పోలీస్ అధికారిని సోరాన్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ బ్రిజేష్ తివారీగా గుర్తించారు. ఆయనను సస్పెండ్ చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.





# ప్రపంచం ఎగబడితే ఎలా?

**బానిసల పిల్లల కోసమే జన్మతః పౌరసత్వ చట్టం: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

అమెరికా అధ్యక్ష పదవిలోకి వచ్చీ రాగానే డొనాల్డ్ ట్రంప్ పదులకొద్దీ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. అందులో ఒకటి జన్మతః పౌరసత్వం లభించే హక్కును రద్దు చేయడం..! ఇది కాస్తా వివాదాస్పదం కావడంతో న్యాయస్థానం ఆ ఉత్తర్వులను నిలిపివేసింది. ఈ క్రమంలోనే తాజాగా ట్రంప్ దీనిపై స్పందించారు. బానిసల పిల్లల కోసమే తొలినాళ్లలో జన్మతః పౌరసత్వాన్ని తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. "ఒకసారి గతాన్ని గుర్తుచేసుకుంటే.. బానిసల పిల్లలకు హక్కులు కల్పించాలనే ప్రాథమిక ఉద్దేశంతో జన్మతః పౌరసత్వాన్ని అప్పట్లో ఆమోదించారు. అంతేగానీ.. ప్రపంచ జనాభా మొత్తం వచ్చి అమెరికాలో పోగుపడటం కోసం చట్టాన్ని తేలేదు. చాలామంది మన దేశానికి వస్తున్నారు. అర్హతలేని వ్యక్తులు ఈ చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారు. దీంతో అర్హతలేని పిల్లలకు పౌరసత్వం లభిస్తోంది. ఈ చట్టం అందుకోసం కాదు. చాలా గొప్ప ఉద్దేశంతో బానిసల పిల్లల కోసం తీసుకొచ్చినది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనిపై తాను సుప్రీంకోర్టుకు వెళ్తానని చెప్పారు. అక్కడ తమకు అనుకూలంగా తీర్పు వస్తుందని వందశాతం విశ్వాసంతో ఉన్నట్లు పేర్కొన్నారు.

అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం.. తల్లిదండ్రుల వలస స్థితితో సంబంధం లేకుండా అమెరికాలో జన్మించిన వారందరికీ పౌరసత్వం లభించే విధానం అమల్లో ఉంది. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజునే జన్మతః పౌరసత్వం లభించే హక్కును రద్దు చేసేలా కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేశారు. దీనిపై డెమోక్రాట్లు అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు 5 దావాలను వేశాయి. అందులో ఒక దానిపై ఇటీవల సియాటిల్‌లోని ఫెడరల్ కోర్టు తీర్పు వెలువరించింది. ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమని, దాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు న్యాయస్థానం స్పష్టం చేసింది.

# నియంతలపై ప్రేమలేదు

**- యూఎస్ డీఎన్ఐ తులసీ గబ్బార్డ్**



తనకు నియంతలపై ఎలాంటి ప్రేమలేదని యూఎస్ నూతన ఇంటెలిజెన్స్ అధికారి తులసీ గబ్బార్డ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఆమెను నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఆ పదవీ బాధ్యతలు చేపట్టబోయే ముందు తులసి యూఎస్ సెనేటర్ల ఎదుట హాజరయ్యారు. డెమోక్రట్లు, రిపబ్లికన్ల నుంచి ఎదురైన ఎన్నో కఠిన ప్రశ్నలకు ఆమె సమాధానాలిచ్చారు. ఇందులోభాగంగా మాట్లాడుతూ అసద్, గడాఫీ, మరే ఏ ఇతర నియంతలపైనా తనకు ప్రేమ లేదని, అల్‌ఖైదాను ద్వేషిస్తానని వెల్లడించారు. అసద్ తన సొంత ప్రజలపైనే రసాయన ఆయుధాలను వినియోగించిన ఘటనను తులసి ఖండించారు. ఉగ్రవాదాన్ని, దానిని ప్రోత్సహించే నేతలను ఏమాత్రం ఉపేక్షించనన్నారు. డీఎన్ఐ డైరెక్టర్‌గా అమెరికా ప్రజల భద్రత, స్వేచ్ఛను కాపాడడానికి, సైన్యాన్ని మరింత పటిష్టం చేయడానికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు డీఎన్ఐ హోదాలో ఉన్న తులసి పర్యవేక్షణలో పనిచేస్తాయి. ప్రపంచంలో ఏ మారుమూల ఏంజరిగినా ఇవి సేకరిస్తాయి. చివరికి సీఐఏ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ కీలక విషయాలను ఆమె అధ్యక్షుడికి వెల్లడిస్తారు. 9/11 దాడుల తర్వాత ఏర్పడిన కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన అత్యంత కీలక పదవి ఇది.

2019లో డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడ్డారు. కానీ, ఆ తర్వాత బైడెన్‌కు మద్దతు పలికారు. నాడు హిల్లరీ క్లింటన్ ఆమెను ఏకంగా రష్యా ఏజెంట్ అంటూ విమర్శలు గుప్పించారు. దీనికి తులసి స్పందిస్తూ.. 'యుద్ధోన్మాదుల అవినీతి స్వరూపంగా' హిల్లరీని అభివర్ణించడం సంచలనం రేపింది. 2024 పోలింగుకు కొన్ని వారాల ముందు రిపబ్లికన్ పార్టీలో చేరారు. యుద్ధాలను వ్యతిరేకించే ట్రంప్ వైఖరి తన భావాలకు దగ్గరగా ఉండటంతో చేరినట్టు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కూడా దూకుడుగా రిపబ్లికన్ల విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. కమలతో చర్చా కార్యక్రమంలో ట్రంప్‌కు చేదోడువాదోడుగా వ్యవహరించారు. తనపై దాడికి ఇంటెలిజెన్స్ వైఫల్యమే కారణమని ట్రంప్ బలంగా విశ్వసించారు. అందుకే తులసికి ఆ విభాగాన్ని అప్పజెప్పారు.



## మరో 8మంది బందీల విడుదల

గాజా కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా మరో 8మంది బందీలను హమాస్ విడుదల చేసింది. ఇందుకు ప్రతిగా 110మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టింది. హమాస్ స్వేచ్ఛ కల్పించిన బందీల్లో ముగ్గురు ఇజ్రాయెలీలు, ఐదుగురు థాయ్ జాతీయులున్నారు. ఇజ్రాయెలీ మహిళా సైనికురాలు ఆగమ్ బెర్గర్‌ను (20) జబాలియా శరణార్థి శిబిరం దగ్గర రెడ్ క్రాస్‌కు హమాస్ అప్పగించింది. మిగతా ఏడుగురు బందీలను ఖాన్ యూనిస్‌లోని హమాస్ మాజీ నేత యాహ్యా సిన్వర్ నివాసం ముందు విడిచిపెట్టింది. ఈ సందర్భంగా కొంత గందరగోళం నెలకొంది. హమాస్ మిలిటెంట్లు, ఇస్లామిక్ జిహాద్ గ్రూపునకు చెందిన సాయుధులు కార్లలో బందీలను తీసుకొచ్చారు. ఆ సమయంలో భారీగా జనం గుమిగూడారు. వీరంతా హమాస్‌కు పాలస్తీనాకు మద్దతుగా నినాదాలు చేశారు. ఆ జన సందోహం మధ్య ఇజ్రాయెలీ మహిళా బందీ ఆర్బెల్ యెహూద్‌ను (29) రెడ్ క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఐదుగురు థాయ్ జాతీయులతోపాటు.. 80 ఏళ్ల వృద్ధ ఇజ్రాయెలీ బందీ గాడి మోసెస్‌నూ విడుదల చేసింది. బందీల విడుదల సమయంలో నెలకొన్న గందరగోళ పరిస్థితులపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బందీల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తారు. పాలస్తీనా ఖైదీల విడుదలను ఆలస్యం చేశారు. తదుపరి రౌండ్లలో గందరగోళం ఉండదని కాల్పుల విరమణ మధ్యవర్తులు నచ్చజెప్పడంతో ఎట్టకేలకు 110మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టింది.

**మహమ్మద్ డెయిఫ్ మరణం నిజమే**

తమ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్ ఇజ్రాయెల్ దాడిలో మరణించింది నిజమేనని గురువారం హమాస్ ప్రకటించింది. 6 నెలల కిందట అతడిని హతమార్చామని ఇజ్రాయెల్ ప్రకటించగా ఇప్పటిదాకా హమాస్ నోరువిప్పలేదు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిగిన దాడికి డెయిఫ్ సూత్రధారిగా వ్యవహరించాడు. గత ఆగస్టులో దక్షిణ గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో అతడు మరణించాడు.



# నేనూ జాత్యాహంకార బాధితుడినే: కాశ్‌పటేల్




అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా భారతీయ అమెరికన్ కాశ్ పటేల్ పేరును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో గురువారం చట్టసభలను ఉద్దేశిస్తూ పటేల్ మాట్లాడారు. గతంలోనూ తాను జాత్యహంకారానికి గురైనట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. 'నేను గతంలో జాత్యహంకారానికి గురయ్యాను. అమెరికాలో ఎలాంటి హక్కులేని ఓ వ్యక్తిగా నన్ను పేర్కొనేవారు. మీరు ఎక్కడినుంచి వచ్చారో అక్కడికే తిరిగి వెళ్లిపోవాలంటూ నాకు మెసేజ్‌లు వచ్చేవి. అయితే, చట్టాన్ని కాపాడుతున్న ఎంతోమంది వ్యక్తులు ఎదుర్కొంటున్న దానితో పోలిస్తే నాకు జరిగింది చాలా చిన్నదిగా అనిపించింది. నా కుటుంబసభ్యులు ఇక్కడ ఉండగా.. ఆ సంఘటనను గురించి పూర్తిగా వెల్లడించలేను' అని పటేల్ పేర్కొన్నారు.

ఇక, భారత్ నుంచి వచ్చిన తన తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ పటేల్ మాట్లాడారు. 'వారి మార్గదర్శకత్వం, మద్దతు కారణంగానే నేను ఈ స్థాయిలో ఉన్నాను. ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా నన్ను ఎంపిక చేయడం ఎంతో గౌరవంగా అనిపించింది. ఈరోజు నా తల్లిదండ్రుల కలలతో పాటు, న్యాయం, చట్టబద్ధత కోసం నిలబడే మిలియన్ల మంది అమెరికన్ల ఆశలను నెరవేర్చేందుకు నేను ఇక్కడ ఉన్నా' అని ఆయన వెల్లడించారు. ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా ఆయన పేరుకు కమిటీ ఆమోదం తెలిపితే, ఆ పదవి చేపట్టిన తొలి హిందూ, భారతీయ అమెరికన్ కాశ్ పటేల్ కానున్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వీరవిధేయుడిగా కాశ్‌కు పేరుంది. పటేల్ కుటుంబ మూలాలు గుజరాత్‌లో ఉన్నాయి. ఆయన తల్లిదండ్రులు తూర్పు ఆఫ్రికాలో పెరిగారు. తండ్రి ఉగాండాలో నియంత ఈదీ ఆమిన్ బెదిరింపుల కారణంగా అమెరికాకు వలస వచ్చారు. 1980లో న్యూయార్క్‌లోని గార్డెన్ సిటీలో పటేల్ జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ రిచ్‌మాండ్‌లో గ్రాడ్యుయేషన్.. యూనివర్సిటీ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తి చేశారు. తర్వాత ఒక లా సంస్థలో పని చేయాలనుకున్నా కొలువు లభించలేదు. దీంతో ఆయన మియామీ కోర్టుల్లో పబ్లిక్ డిఫెండర్‌గా పనిచేసి వివిధ హోదాల్లో సేవలందించారు.

## బంగారుగనిలో ప్రమాదం.. 10మంది కూలీలు మృత్యువాత



పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బంగారు గనిలో కొండ చరియలు విరిగిపడటంతో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. కౌలికోరో ప్రాంతంలోని బంగారు గనిలో బుధవారం ఘటన జరిగిందని గవర్నర్ కల్నల్ లామైన్ కపోరీ సనోగో పేర్కొన్నారు. 'గనిలో తవ్వకాలు చేస్తుండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆ సమయంలో బంగారం వెతుకులాటకు వెళ్లినవారిలో 10మంది మృతి చెందారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. గనిలోకి బురదనీరు ప్రవేశించి వారిని చుట్టిముట్టింది. మరికొంతమంది శిథిలాల కింద చిక్కుకుని మరణించారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది' అని గవర్నర్ వెల్లడించారు. ఆఫ్రికా దేశాల్లో మూడో అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా మాలి ఉంది. ఈ దేశంలో గనుల ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గతేడాది సైతం ఇదే ప్రాంతంలోని కంగబా జిల్లాలో బంగారు గని కుప్పకూలింది. ఈ ఘటనలో 70 మందికి పైగా మృత్యువాతపడ్డారు.

# పుణేలో సిరీస్ పట్టేశారు!

## - నాలుగో టీ 20లో 15 పరుగులతో భారత్ విజయం

**- ఐదు మ్యాచ్‌ల సిరీస్ 3-1తో కైవసం**

**- మ్యాచ్‌ను మలుపు తిప్పిన రాణా, వరుణ్ చక్రవర్తి**

టీ20 ఫార్మాట్‌లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన టీమిండియా 15 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-1తో సిరీస్ కైవసం చేసుకుంది. సొంతగడ్డపై టీమిండియాకు ఇది వరుసగా 17వ టీ20 సిరీస్ విజయం కావడం గమనార్హం. వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా సంచలన బౌలింగ్.. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే దూకుడైన బ్యాటింగ్ టీమిండియాను విజేతగా నిలబెట్టింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 181 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా( 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సలతో 53), శివమ్ దూబే(34 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సలతో 53) హాఫ్ సెంచరీలతో రాణించారు. రింకూ సింగ్(26 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 30), అభిషేక్ శర్మ(19 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 29)పర్వాలేదనిపించారు. ఇంగ్లండ్ బౌలర్లలో సకీబ్ మహమూద్(3/35) మూడు వికెట్లు తీయగా.. జేమీ ఓవర్టన్(2/32) రెండు వికెట్లు పడగొట్టారు. బ్రైడన్ కార్స్, ఆదిల్ రషీద్ తలో వికెట్ తీసారు.

అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ 19.4 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌటై ఓటమిపాలైంది. హ్యారీ బ్రూక్(26 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. బెన్ డకెట్(19 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 39), ఫిల్ సాల్ట్(21 బంతుల్లో 4 ఫోర్లతో 23) శుభారంభం అందించారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా(3/33), రవి బిష్ణోయ్(3/28) మూడేసి వికెట్లు తీయగా. వరుణ్ చక్రవర్తి(2/28) రెండు వికెట్లు పడగొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్(1/35), అక్షర్ పటేల్(1/26) చెరో వికెట్ తీసుకున్నారు.

***అదిరిపోయే ఆరంభం..***

182 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఫిల్ సాల్ట్, బెన్ డకెట్ దూకుడుగా ఆడి తొలి వికెట్‌కు 62 పరుగులు జోడించారు. రవి బిష్ణోయ్ వేసిన ఓవర్‌లో పవర్ ప్లేలో ఆఖరి బంతికి బెన్ డకెట్ ఔటయ్యాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే ఫిల్‌సాల్ట్‌ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ జోస్ బట్లర్‌ను రవి బిష్ణోయ్ క్యాచ్ ఔట్‌గా బోల్తా కొట్టించాడు. కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా శివమ్ దూబే స్థానంలో తుది జట్టులోకి వచ్చిన హర్షిత్ రాణా.. డేంజరస్ లివింగ్‌స్టోన్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు.

***మలుపు తిప్పిన వరుణ్, రాణా..***

ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు హ్యారీ బ్రూక్ విధ్వంసకర బ్యాటింగ్‌తో 25 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని జోరుకు వరుణ్ చక్రవర్తి బ్రేక్ వేసాడు. స్టన్నింగ్ డెలివరీతో క్యాచ్ ఔట్‌గా




పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. హ్యారీ బ్రూక్ వికెట్ అనంతరం ఇంగ్లండ్ వరుసగా వికెట్లు కోల్పోయింది. బ్రైడన్ కార్స్‌ను వరుణ్ చక్రవర్తి ఔట్ చేయగా.. ఓవర్టన్‌ను హర్షిత్ రాణా క్లీన్ బౌల్డ్ చేశాడు.

జోఫ్రా ఆర్చర్(0)ను రవి బిష్ణోయ్ ఔట్ చేయగా.. నిలకడగా ఆడిన జామీ ఓవర్టన్‌ను రాణా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆఖరి ఓవర్‌లో సకిబ్ మహమూద్‌ను అర్ష్‌దీప్ సింగ్ ఔట్ చేయడంతో భారత విజయం పూర్తయింది. కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా జట్టులోకి వచ్చిన హర్షిత్ రాణా మూడు కీలక వికెట్లు పడగొట్టి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.

## అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్..

# ఫైనల్‌కు దుసుకెళ్లిన టీమిండియా



భారత అమ్మాయిలు అదరహో అనిపించారు. అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు టీమిండియా దూసుకెళ్లింది. ఇంగ్లండ్ జరిగిన రెండో సెమీస్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 113 పరుగులు చేయగా.. భారత్ 15 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయి 117 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్లు కమలిని (56), గొంగడి త్రిష (35) రాణించారు. దీంతో ఆదివారం జరగనున్న టైటిల్ పోరులో దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది.

ఆడుతూ పాడుతూ..

ఈ టోర్నీలో భారత బ్యాటర్లు తొలి మ్యాచ్ నుంచే మంచి ఫామ్ కనబరిచారు. దానినే కొనసాగిస్తూ సెమీస్‌లోనూ చెలరేగిపోయారు. ఇంగ్లండ్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించారు. ఓపెనర్లు కమలిని-గొంగడి త్రిష తొలి వికెట్‌కు 60 పరుగులు జోడించి జట్టు విజయానికి పునాది వేశారు. ఈ క్రమంలో త్రిష ఔటైనప్పటికీ భారత ఇన్నింగ్స్‌ను సనికా చల్కే (11)తో కలిసి కమలిని ముందుకు తీసుకెళ్లింది. కేవలం 15 ఓవర్లలోనే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఇంగ్లండ్ బౌలర్ ఫోబ్ బ్రెట్ ఒక వికెట్ తీసింది.

బౌలింగ్ లోనూ హవా..

టాస్ నెగ్గి బ్యాటింగ్‌ను ఎంచుకున్న ఇంగ్లంగ్‌ను భారత బౌలర్లు హడలెత్తించారు. ఓపెనర్ జెమీమా గ్రీన్ (9) రెండు బౌండరీలు కొట్టినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. ఆమె వికెట్‌ను తీసిన ఆయుషి శుక్లా (2/21) ఇంగ్లండ్ పతనానికి నాంది పలికింది. ఆ తర్వాత పరునిక సిసోదియా (3/21), వైష్ణవి శర్మ (3/23) బౌలింగ్‌తో సత్తా చాటారు. డేవినా పెరిన్ (45), కెప్టెన్ అబి నోర్ గ్రోవ్ (30), అము సురేన్ కుమార్ (14) మినహా మిగతా వారెవరూ రెండంకెల స్కోరు చేయలేదు. దీంతో చివరికి 113 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది.

మరో ఫైనలిస్ట్ దక్షిణాఫ్రికా..

అంతకుముందు తొలి సెమీస్‌లో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా పోరాడి విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన స్వల్ప లక్ష్య ఛేదనలో సఫారీ జట్టు చెమటోడ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 105/8 స్కోరు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్ ఆష్లే వాన్ వైక్ (4/17) దెబ్బకు ఆసీస్ ఇబ్బంది పడింది. లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 18.1 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసి విజయంతో ఫైనల్‌కు చేరుకుంది.

## సచిన్ టెండూల్కర్‌కు బీసీసీఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు!



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను భారత క్రికెట్ బోర్డు ఘనంగా సత్కరించనుంది. శనివారం జరగబోయే వార్షికోత్సవంలో సచిన్‌కు 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం' అందజేయనున్నట్లు పీటీఐకి బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. "సీకే నాయుడు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డును సచిన్‌కు ప్రదానం చేయనున్నాం. భారత క్రికెట్‌కు ఆయన అందించిన సేవలు అమోఘం" అని పేర్కొన్నాయి. ప్రపంచ క్రికెట్‌లో రికార్డులు సృష్టించిన సచిన్‌కు అవార్డు ప్రకటనపై పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ పురస్కారం స్వీకరించబోయే 30వ భారత క్రికెటర్ సచిన్. గతేడాది భారత మాజీ కోచ్ రవిశాస్త్రి, మాజీ క్రికెటర్ ఫరూఖ్ ఇంజినీరు ఈ అవార్డు వరించింది.

భారత్ తరపున 664 మ్యాచ్‌లు ఆడిన ఏకైక క్రికెటర్. సచిన్ మొత్తం 34,357 పరుగులు చేశాడు. ఇందులో 100 సెంచరీలు, 201 వికెట్లూ ఉన్నాయి. ఈ 51ఏళ్ల క్రికెట్ దిగ్గజం 2011 వన్డే ప్రపంచ కప్ నెగ్గిన జట్టులో సభ్యుడు. 2013లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. టెస్టుల్లో 15,921 పరుగులు, వన్డేల్లో 18,426 పరుగులు చేశాడు. ఒకే ఒక్క ఇంటర్నేషనల్ టీ20 మ్యాచ్ ఆడాడు. ప్రపంచ క్రికెట్‌లో ఎవరికీ సాధ్యం కానిరీతిలో ఆరుసార్లు వన్డే ప్రపంచ కప్ పోటీల్లో పాల్గొన్నాడు. తన సుదీర్ఘమైన 24ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో ఎన్నో మైలురాళ్లను అందుకొన్నాడు. వన్డేల్లో తొలి డబుల్ సెంచరీ చేసిన బ్యాటర్ సచిన్ కావడం విశేషం.

# రంజీట్రోఫీలో దుమ్మురేపుతున్న శార్దూల్ ఠాకూర్



ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024-25లో టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ సంచలన ప్రదర్శన కొనసాగుతోంది. అటు బౌలింగ్.. ఇటు బ్యాటింగ్‌తో శార్దూల్ ఠాకూర్ దుమ్మురేపుతున్నాడు. జమ్మూ కశ్మీర్‌తో జరిగిన గత మ్యాచ్‌లో శతక్కొట్టిన శార్దూల్ ఠాకూర్.. మేఘాలయతో జరుగుతున్న తాజా మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దాంతో అతని పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

జమ్మూ కశ్మీర్‌తో జరిగిన గత మ్యాచ్‌లో స్టార్ ఆటగాళ్లంతా విఫలమైన వికెట్‌పై శార్దూల్ ఠాకూర్ 51, 119 పరుగులతో రాణించాడు. బౌలింగ్‌లో రెండు వికెట్లు తీసాడు. మేఘాలయతో జరుగుతున్న తాజా మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూర్ హ్యాట్రిక్ వికెట్ సాయంతో (4/43) నాలుగు వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్‌లో హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముంబై భారీ స్కోర్ దిశగా సాగుతోంది.

రంజీ ట్రోఫీలో శార్దూల్ ఠాకూర్ సంచలన ప్రదర్శనతో అతను టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకప్పుడు టీమిండియాలో రెగ్యులర్ ఆటగాడిగా కొనసాగిన శార్దూల్ ఠాకూర్ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. ఫిట్‌నెస్ సమస్యలు ఉండటంతో సెలెక్టర్లు అతన్ని పట్టించుకోలేదు.

టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టడంతో శార్దూల్ ఠాకూర్‌కు అవకాశాలు లేకుండా పోయాయి. గంభీర్.. హార్దిక్ పాండ్యాకు ప్రత్యామ్నాయ ఆటగాళ్లపై ఫోకస్ పెట్టడంతో శార్దూల్ ఠాకూర్‌ను సెలెక్టర్లు పట్టించుకోలేదు. అతని స్థానంలో యువ బ్యాటింగ్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి చోటు దక్కించుకున్నాడు.

**నితీష్ కుమార్ రెడ్డి రాణించినా..**

ఈ అవకాశాన్ని తెలుగు తేజం రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో అసాధారణ ప్రదర్శనతో శతకం సాధించాడు. కానీ బౌలింగ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. ఇది జట్టు పతనాన్ని శాసించింది. బౌలింగ్‌లో బుమ్రా ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. సంజయ్ మంజ్రేకర్ వంటి మాజీ ఆటగాళ్లు నితీష్ కుమార్ రెడ్డిని తుది జట్టులో నుంచి తొలగించాలని, అతను బ్యాటింగ్ మాత్రమే చేస్తున్నాడని తెలిపాడు.

ఇక శార్దూల్ ఠాకూర్ సంచలన ప్రదర్శన కనబరుస్తుండటంతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఎంపిక చేసి ఉంటే టీమిండియా గెలిచేదని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటన 2020-21లో టీమిండియా విజేతగా నిలవడంలో శార్దూల్ ఠాకూర్ కీలక పాత్ర పోషించాడని గుర్తు చేస్తున్నారు. విదేశీ పిచ్‌లపై అటు బ్యాటింగ్.. ఇటు బౌలింగ్‌లో రాణించే ప్లేయర్ శార్దూల్ మాత్రమేనని అభిప్రాయపడుతున్నారు.

ఈ క్రమంలోనే అతను జట్టులోకి రీఎంట్రీ ఇవ్వడం ఖాయమనిపిస్తోంది. అదే జరిగితే తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిపై వేటు పడనుంది. మరోవైపు నితీష్ కుమార్ రెడ్డి పక్కటెముకల గాయంతో జట్టుకు దూరమయ్యాడు.

## 'ఎల్‌సీయూ'లో భాగంకావాలి

'విక్రమ్', 'లియో' వంటి చిత్రాలతో లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్‌ను సృష్టించి విజయాన్ని అందుకున్నారు దర్శకుడు లోకేశ్ కనగరాజ్. ఇందులో భాగం కావాలని స్టార్ హీరోలు సైతం ఆసక్తి చూపిస్తున్నారు. తాజాగా నటుడు నాగచైతన్య ఎల్‌సీయూపై మనసులో మాట బయటపెట్టారు. చెన్నై వేదికగా జరిగిన 'తండేల్' ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన.. ఎల్సీయూ తనకెంతో నచ్చిందని, అందులో భాగం కావాలని ఉందన్నారు. అనంతరం ఆయన తన కోస్టార్ సాయిపల్లవి గురించి మాట్లాడారు. ప్రతిఒక్కరితో ఆమె మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తారని.. అందుకే అందరూ ఆమెను ప్రేమిస్తుంటారన్నారు. ఆమెతో వర్క్ చేయాలని ప్రతిఒక్కరికీ ఉంటుందని చెప్పారు.



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నటుడు కార్తి.. 'తండేల్' విజయం సాధించాలని ఆకాంక్షించారు. ట్రైలర్ తనకెంతో నచ్చిందని చైతన్య- సాయిపల్లవి నటనను ప్రశంసించారు. ముఖ్యంగా సాయిపల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "సాయిపల్లవి.. మీ కథల ఎంపిక అద్భుతంగా ఉంటుంది. మీ నటనతో ప్రతీ పాత్రకూ జీవం పోస్తుంటారు. యాక్టింగ్‌తో మీరు ఎంతోమంది మనసు దోచుకున్నారు. 'ప్రేమమ్'లో మలార్ టీచర్‌నైనా 'అమరన్'లో ఇందు అయినా మీరు మాత్రం అద్భుతం" అని మెచ్చుకున్నారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ.. తనకు సూర్యతో సినిమా చేయాలని ఉందన్నారు. "సూర్యతో నాకు ఎంతోకాలం నుంచి మంచి అనుబంధం ఉంది. అతడితో సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కాకపోతే కుదరలేదు. మా దర్శకుడు చందు మొండేటి ఇటీవల ఆయనకు కథ చెప్పారు. అన్నీ అనుకున్నట్లే జరిగితే త్వరలోనే ఆ సినిమా విశేషాలు చెబుతా" అని తెలిపారు. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ప్రేమకథలో రాజుగా నాగ చైతన్య, బుజ్జితల్లిగా సాయిపల్లవి సందడి చేయనున్నారు. చందు మొండేటి దర్శకుడు. బన్నీవాసు నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న సినిమా విడుదల కానుంది.

## సెకెండ్ ఇన్నింగ్స్ బిగినింగే అదిరింది!

### సన్మాన కార్యక్రమంలో బాలకృష్ణ వ్యాఖ్య

సినీ రంగానికి చేసిన సేవలకుగానూ నటుడు బాలకృష్ణకు భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా శుక్రవారం బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో బాలకృష్ణకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ అవార్డు తనకు ఎప్పుడో వచ్చి ఉండాల్సిందని పలువురు అంటున్నారని తెలిపారు. సినీ పరిశ్రమలో 50 ఏళ్లు పూర్తి చేసుకొని.. మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఈ సమయంలో ఇలాంటి పురస్కారానికి ఎంపిక కావడం తనకెంతో ప్రత్యేకంగా ఉందని చెప్పారు. 'నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో మన బాధ్యత మనం నిర్వర్తించాలి. బిరుదుల కోసం కాదు. మనకెంతో ఇచ్చిన సమాజానికి మనం ఏదైనా తిరిగివ్వాలి. సమాజానికి ఉపయోగపడితే మనం ఏదైనా సాధించవచ్చు. పద్మభూషణ్ ఎప్పుడో రావాల్సిందని ఎంతోమంది అంటున్నారు. నేనెప్పుడూ ఆధ్యాత్మిక చింతనలో ఉంటా. పూజలు ఎక్కువగా చేస్తుంటా. పనే



నాకు దైవం. నాన్నగారి వందో జయంతి ఇటీవలే పూర్తైంది. ఆయన నటించిన 'మనదేశం' విడుదలై 75వ సంవత్సరాలు కావడం.. ఇండస్ట్రీలో నేను 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం.. మూడోసారి ఎమ్మెల్యేగా గెలవడం.. విడుదలైన నాలుగు చిత్రాలు హిట్స్ అందుకోవడం.. ఇవన్నీ వచ్చిన సందర్భంగా ఈ పురస్కారం కూడా రావడం నాకెంతో సంతోషంగా ఉంది. కాబట్టి, ఆలస్యమేమీ కాలేదు. ఎంతోమంది నటీనటులు కొన్నేళ్లపాటు లైమ్‌లైట్‌లో ఉండి.. ఫేమ్ తగ్గగానే ట్రాక్ మారుస్తారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ లేదా వేరే పాత్రలు పోషిస్తుంటారు. కానీ, ఆ కళామతల్లి ఆశీస్సులు, తల్లిదండ్రుల దీవెనలతో నేను ఇన్ని ట్రాక్ రికార్డులతో మళ్లీ నా సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టా.

ఈ పురస్కారం నన్ను వరించడంపై అభిమానులు, తెలుగు సినీ ప్రేక్షకులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇది తమకే వచ్చిందని భావిస్తున్నారు. ప్రేక్షకుల నుంచి అంతటి ప్రేమాభిమానాలను పొందడం నిజంగానే నా పూర్వజన్మ సుకృతం. జీవితంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా, ఎవరు ఎన్ని అనుకున్నా మనకు నచ్చినవిధంగా ముందుకు సాగిపోవాలి. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి త్వరలోనే 15 ఏళ్లు అవుతోంది. అందుకు సంతోషంగా ఉంది. ఈ ఆస్పత్రి ఇంతటి పేరు ప్రఖ్యాతులు అందుకుందంటే అది అందరి సమష్టి కృషి" అని బాలకృష్ణ వ్యాఖ్యానించారు.

## ఓటీటీకి వస్తోన్న మార్కో

ఉన్ని ముకుందన్ హీరోగా దర్శకుడు హనీఫ్ తెరకెక్కించిన చిత్రం 'మార్కో'. ఈ మలయాళ యాక్షన్ థ్రిల్లర్ మూవీ థియేటర్లలో గతేడాది డిసెంబరు 20న విడుదలై హిట్టు సాధించింది. ఆ నేపథ్యంలో డిసెంబరు 31న తెలుగులో రిలీజ్ చేశారు. బాక్సాఫీసు వద్ద రూ.100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టిన సినిమా ఇప్పుడు ఓటీటీ వేదికగా థ్రిల్ పంచేందుకు సిద్ధమైంది. సోనీ లైవ్‌లో ఫిబ్రవరి 14నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, కన్నడ, మలయాళం, తమిళ్‌లో అందుబాటులో ఉండనుంది. ఈ సినిమా కథేంటంటే?.. అడట్టు కుటుంబం పెంచుకున్న వారసుడు మార్కో (ఉన్ని ముకుందన్). తన వారసత్వం విషయంలో ఇంట్లో భిన్నాభిప్రాయాలు ఉన్నా.. ఇంటికి పెద్ద కొడుకైన జార్జ్ (సిద్ధిఖ్) తన సొంత తమ్ముడు విక్టర్ (ఇషాన్ షౌకత్)తో సమానంగా మార్కోని చూస్తాడు. అంధుడైన విక్టర్‌కి మార్కో అంటే ప్రాణం. తనకి కళ్లొస్తే మొదట చూసేది మార్కోనేనని చెబుతుంటాడు. అలాంటి విక్టర్‌ను కొంతమంది యాసిడ్‌తో దాడి చేసి హత్యచేస్తారు. ఈ హత్య ఎందుకు జరిగింది? దానికి కారకులు ఎవరు? వారిని మార్కో ఎలా మట్టుబెట్టాడన్నది మిగతా కథ. ఇప్పటి వరకూ అత్యధిక వసూళ్లు (సుమారు రూ.104 కోట్లు) రాబట్టిన 9వ మలయాళ మూవీగా, 2024లో అత్యధిక కలెక్షన్స్ చేసిన 6వ సినిమాగా 'మార్కో' నిలిచింది.

## సినిమాలతో ప్రేమలో ఉన్నా



పాత్రల్ని ఎంచుకోవడం కంటే. వాటినుంచి బయటపడడం కష్టమంటోంది కథానాయిక పూజా హెగ్డే. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ హీరో షాహిద్‌కపూర్‌కు జోడీగా నటించిన చిత్రం 'దేవా'. ఇందులో రిపోర్టర్‌గా కనిపించనుంది పూజ. రోషన్ ఆండ్రూస్ తెరకెక్కించిన ఈ థ్రిల్లర్ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో పాల్గొన్న పూజ తను ఎంచుకునే పాత్రల గురించి ఆసక్తికర సంగతులు పంచుకుంది.

'టాలీవుడ్, బాలీవుడ్‌ను బ్యాలెన్స్ చేయడం కొంచెం కష్టమే. నేను భాష కంటే ఎంచుకున్న చిత్ర కథకే ప్రాధాన్యమిస్తా. ప్రస్తుతం నేను నటించిన 'దేవా', 'రెట్రో' ఏకకాలంలో చిత్రీకరణలో పాల్గొన్నా. ఇలాంటి సమయంలో సినిమాల కోసం ప్రయాణాలు చేయడం, ఒకేసారి విభిన్న పాత్రల్లోకి మారడం సవాలుగా అనిపించింది'.

"పరిశ్రమలోకి అడుగుపెట్టినపుడు కెరీర్ ముందంజలో సాగింది. ప్రస్తుతం అప్ అండ్ డౌన్స్‌తో వెళ్తోంది. అయితే, నా తొలి రోజు సెట్‌కి వెళ్లినప్పుడు ఎలాంటి అనుభూతికి గురయ్యానో.. ఇప్పటికీ అలానే అనిపిస్తుంటుంది. అందుకే అవకాశాలు తగ్గినా బాధనిపించదు. బహుశ, సినిమాలతో లవ్‌లో ఉన్నానేమో'

'నేనెప్పుడూ విభిన్నమైన పాత్రలు పోషించాలని, ప్రయోగాత్మక కథల్లో భాగం కావాలనుకుంటా. అందుకే 'దేవా' స్క్రిప్ట్ రాగానే అంగీకరించా. ఇదొక యాక్షన్ థ్రిల్లర్ స్టోరీ. షాహిద్ కపూర్ పోలీస్, నేను ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు. సాహసోపేతమైన ఇలాంటి పాత్రలో ఇదివరకు నటించలేదు. అందుకే ప్రేక్షకులకు మెప్పించాలని కొత్తగా ప్రయత్నించా. ఇక తమిళ హీరో సూర్యతో 'రెట్రో'లో నటించా. అందులోనూ భిన్నమైన పాత్రలో కనిపిస్తా'.

'నేను సినిమా కుటుంబంనుంచి రాలేదు. అయినా నటనను వృత్తిగా ఎంచుకుంటానని కూడా అనుకోలేదు. నా కెరీర్లోనే ఊహకందని విషయమిది. అనుకోకుండా వచ్చినా.. సినీ ప్రపంచంలోకి రావడం హ్యాపీ. చిత్రపరిశ్రమకు వచ్చి దశాబ్దం గడిచింది. మంచి నిర్మాతలు, దర్శకులు, అగ్రతారలతో కలిసి పనిచేశాను. నటిగా చాలా దూరం వచ్చాననుకున్నా. ప్రయాణించాల్సింది చాలా ఉందనిపిస్తుంది'.

'సినిమాల విషయంలో ఒత్తిడి లేదు. నటనలో నేనింకా 'స్విచ్ ఆన్ అండ్ ఆఫ్' నేర్చుకోలేదు. ఎందుకంటే కొన్ని పాత్రలు ఇప్పటికీ నాతోనే ఉన్నట్టు అనిపిస్తుంది. భావోద్వేగాలున్న పాత్రకు ఎక్కువ కనెక్టవుతా. కొన్నిసార్లు మనం ఎంచుకున్న పాత్రల్లోకి ప్రవేశించడం కంటే, వాటి నుంచి బయటపడడానికే ఎక్కువ టైం పడుతుంది. అందుకే నా దగ్గర స్విచ్ ఆన్ అండ్ ఆఫ్ బటన్ లేదంటుంటా'.





## భోజనం బావుంది!

ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాకు సంబంధించి హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. షూట్‌లోవున్న కథానాయిక ఇమాన్వి కోసం ప్రభాస్ ప్రత్యేకంగా భోజనం పంపించారు. వెజ్, నాన్‌వెజ్ వంటకాలతో కూడిన భోజనం ఎంతో రుచిగా ఉందని ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు ఇమాన్వి. రుచికరమైన భోజనాన్ని పంపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు చెప్పారు.

పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతున్న చిత్రానికి 'ఫౌజీ'టైటిల్ ప్రచారంలో ఉంది. ఇమాన్వి విషయానికి వస్తే.. ఇన్‌స్టా స్టార్‌గా యువతకు సుపరిచితురాలు.హిందీతో పాటు,తెలుగు, తమిళ పాటలకూ ఆమె వేసే స్టెప్పులు ఎంతగానో అలరించాయి. సుమారు 8 లక్షలమంది ఆమెను ఫాలో అవుతున్నారు. ఇమాన్విని కథానాయికగా ఎంచుకోవడంపై గతంలో హను రాఘవపూడి స్పందించారు.

"ఇమాన్వి అందం, ప్రతిభ కలిగిన అమ్మాయి. అందరిలాగానే నేనూ ఆమె డ్యాన్స్ వీడియోలు చూస్తుంటా. ఆమె మంచి భరతనాట్యం డ్యాన్సర్. కళ్లతోనే ఎన్నో హావభావాలను పలికిస్తుంటుంది. అందుకే ఆమెకు ఒక అవకాశం ఇవ్వాలనుకున్నా" అని హను చెప్పారు. ఆడిషన్స్, స్క్రీన్ టెస్ట్ అనంతరం ఆమెను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభాస్ సినిమాతో తాను హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వడంపై ఇమాన్వి ఆనందం వ్యక్తంచేశారు..